

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 22-6-2024 పేజీలు 8
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


## విశాఖలో ముగ్గురు సీఐలకు పోస్టింగ్‌లు




**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** విశాఖ సిటీలో ముగ్గురు సీఐలకు పోస్టింగ్ (ఎటాచ్‌మెంట్)లు లభించాయి. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిటీ వీఆర్-6లో ఉన్న ఎస్.విద్యాసాగర్‌ను మల్కాపురం పోలీస్ స్టేషన్ సీఐగా, వీఆం - 5 (ఎలక్షన్ సెల్)లో ఉన్న సీహెచ్ ప్రసాద్‌ను కంచరపాలెం సీఐగా, పీసీఆర్‌లో ఉన్న ఎన్.సన్యాసినాయుడును సిటీ ట్రైనింగ్ సెంటర్ (సీటీసీ)కి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే మల్కాపురంలో ఇన్‌చార్జిగా ఉన్న సనావుల్లాను మళ్లీ సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్‌గానే వేశారు. కంచరపాలెం సీఐగా ఉన్న భాస్కర్ మెడికల్ లీవ్‌లోకి వెళ్లిపోవడంతో ప్రసాద్‌ను నియమించారని తెలిసింది.

# సీబీసీ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

### బీచ్ రోడ్డులో యోగాపై ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎంపి శ్రీభరత్

**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సిబిసి) ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చిసిన ఐదు రోజుల చిత్రప్రదర్శనను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎం శ్రీభరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భరత్ మాట్లాడుతూ యోగాను ప్రతిఒక్కరు క్రమం తప్పకుండా ఆచరించి శారీరకంగా మానసికంగా దృఢంగా మారాలని పిలుపునిచ్చారు. యోగా చేయడం ద్వారా అనారోగ్యాన్ని దూరం చేయవచ్చని, క్రమశిక్షణను అలవర్చుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబిసి అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజీంద్ర్ చౌదరీ మాట్లాడుతూ అంతర్జాతీయంగా యోగా దినోత్సవం నిర్వహించడానికి భారత ప్రధాని నరేంద్ఒమోదీ చేసిన కృషి అమో ఘ మని తెలిపారు. ఈ చిత్ర ప్రదర్శన ద్వారా యోగాపై అవగాహన కల్పిస్తున్నామని నిస్తున్నామని, యోగా ద్వారా ఆరోగ్యకరమైన సమాజము ఏర్పడి ప్రజలు మరింత మెరుగ్గా పని చేయగలుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న ఆంధ్రాయూనివర్సిటీ యోగా విభాగం అధిపతి కె,రమేష్ బాబు మాట్లాడుతూ యోగా ద్వారా యోగాను నేర్చుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా పరిపక్వత సాధించగలమని తెలిపారు. కార్యక్రమంలో ఎయూ ఆర్ట్ష్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెషర్ ఎ. నరసింహారావు, సెంట్రల్ కమ్యూనికేషన్ బ్యూరో మిగతా 2లో






# అను.. నేను! అధ్యక్షా..

### -ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేసిన ఉత్తరాంధ్ర నేతలు
### -తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన పలువురు



**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఉప్పొంగిపోయింది. ఉమ్మడి జిల్లాల్లోని 34అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కూటమి నేతలే గెలవడంతో శుక్రవారం వారంతా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 21న ప్రారంభం కావడంతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వీరందరితోనూ ప్రమాణ స్వీకారం చేయించారు. తొలి శాసన సభలో గజపతినగరం, విజయనగరం, పలాస, పాతపట్నం, శ్రీకాకుళం, విశాఖ దక్షిణ నియోజకవర్గాల ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్, అదితి గజపతిరాజు, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, గొండు శంకర్, వంశీకృష్ణ లాంటి వారూ ఉన్నారు. సీనియర్ నేతల్కైన కళా వెంకట్రావు, అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు లాంటి సీనియర్లూ ఉన్నారు. ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వంటి నేతలు ప్రమాణ స్వీకారంలో కాస్త తడబడ్డారు. తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన నేతలు విజయగర్వంతో తొణికిసలాడారు. శాసనం ద్వారా అంటూ ఓ సారి, సభా సంప్రదాయాల్ని కాపాడుతానంటూ రెండోసారి ప్రమాణం చేస్తూ మరికొందరు ఉప్పొంగిపోయారు.

## యోగాను నిరంతర అభ్యాసంగా మార్చుకోలి

### -యోగాతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం
### -యోగాతో సంపూర్ణ ఆరోగ్యం
### -జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు




**శ్రీకాకుళం, జూన్ 21, మేజర్‌న్యూస్:** యోగాతో మానసిక, శారీరక ఒత్తిడులను జయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు అన్నారు. మన దేశంలో యోగా ఒక సంప్రదాయంగా ఉందని, దీనికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించడం ఆనందదాయకమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ, యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసులు శాఖ, క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆద్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం 07.00 ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి మిగతా 2లో

# విద్యార్థులా?.. వీధి రౌడీలా?

### - నైతిక విలువలు కోల్పోతున్న విద్యార్థులు -పేటలో నడిరోడ్డుపై బాహాబహీ
### -సినీ ఫైటింగ్ పోలిన ఘటన -నివ్వరపోయిన ప్రజలు!

**నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో ఒక ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు వీధి రౌడీల్లా నడిరోడ్డుపై సినీ సెట్టింగులు తో ఫైటింగ్ చేయడం పట్టణ వాసులకు కలవర పెట్టింది. కారణం ఏదైనా కావచ్చు కొట్టుకోవడమే మార్గం కాదు కదా! విద్యార్థులే వీధి రౌడీల్లా ప్రవర్తిస్తే భావి భారతం ఏమైపోతుంది? ప్రశాంతంగా ఉన్న పట్టణంలో గత కొద్ది రోజులుగా మద్యానికి బానిసైన యువత పెడదారిన పట్టడంతో ఇటువంటి సంఘటనలు బాహాటంగానే జరుగుతున్నాయి. సాయంత్రం సమయాలలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ విచ్చలవిడతనాన్ని చలాయిస్తున్న యువతపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్లక్ష్య భావనతో ఉండడం వల్ల ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. తెలిసి తెలియని వయసులో అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళుతూ జీవితాలని పణంగా పెట్టడం బాధాకరం. నైతిక విలువలు కోల్పోయిన యువత పెడదారి పట్టి సామాజిక రుగ్మతలకు కారణమైతే ఆ బాధ్యత ఎవరిది? చదువుకున్న విద్యార్థులే ఇలా ప్రవర్తిస్తే మనం ఎటువైపు ప్రయాణిస్తున్నట్లు భయము భక్తి లేకుండా ఇష్టానుసారం నడిరోడ్డుపై ప్రాణాలు పోయే విధంగా కొట్టుకుంటూ ఉంటే చూసేవాళ్ళు భయాందోళన చెందడంతో పాటు భవిష్యత్తు ఎలా ఉంటుందో



అనిబాధపడ్డవాళ్ళు అనేకమంది ఉన్నారు. నరసన్నపేట పట్టణంలో బహిరంగ స్థలాలలో మద్యం సేవించడం విచ్చలవిడిగా కొనసాగుతుంది దానిని నియంత్రించవలసిన వాళ్లు చూసి చూడనట్టు వ్యవహరించడంతో అన్ని రకాల అసాంఘిక కార్యకలాపాలు జోరందుకుంటున్నాయి. యువత, విద్యార్థులు నైతిక మిగతా 2లో

### శారీరక, మానసిక రుగ్మతలను
# యోగ సాధనతోనే అధిగమించవచ్చు

### -విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక -జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండులో ఘనంగా అంతర్జాతీయ దినోత్సవం



**విజయనగరం, జూన్ 21, మెజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో జూన్ 21న యోగాభ్యసనాలను చేపట్టి, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ముఖ్య అతిధిగా హాజరై, పోలీసు అధికారులు, సిబ్బందితో కలసి యోగా గురువు ఎం.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో యోగాభ్యాసనాలను సాధన చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ - శారీరక, మానసిక రుగ్మతలను మిగతా 2లో

## శోభాయమానంగా వేంకటేశ్వర స్వామి తెప్పోత్సవం





**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వవేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం శుక్రవారం సాయంత్రం శోభాయమనంగా జరిగింది. మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో మేళతాళాలు మంగళ వాయిద్యాలతో స్వామివారిని పల్లకీలో వేంచేయించి ఊరేగింపుగా మెట్ల మార్గం గుండా కిందకు తీసుకువచ్చారు. శ్రీదేవి భూదేవి మిగతా 2లో

## నేడు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు

### కొనసాగుతున్న ద్రోణి ప్రభావం

**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో అక్కడక్కడా శనివారం వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని విశాఖ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, విజయనగరం, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో ఓ మోస్తరుగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు ప్రకటించారు. ద్రోణి ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో వాతావరణం కాస్త మారింది. శుక్రవారం ఉదయం నుంచీ ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టాయి. అయితే ఉక్కపోత మాత్రం విశాఖ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతోంది. మన్యం జిల్లాలో పలు చోట్ల శుక్రవారం వర్షం కురిసింది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల మరియు వైయస్ఆర్ జిల్లాల్లో శనివారం అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ తెలిపారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, పిడుగులు పడే సమయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరించారు. అదే విధంగా మత్స్యకారులు వేటకు వెళ్లకపోవడమే మంచిదన్నారు.

## అతిసారం వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

### -అన్ని విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో తాజా పరిస్థితి సమీక్షించాలి -సీఎస్ తో వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మల్లికార్జున



**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** అతిసారం (డయేరియా) వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో డయేరియా కేసులు నమోదు, ఇతర సంఘటనల నేపథ్యంలో మిగతా 2లో

# కోరాపుట్-కిరండూల్ సెక్షన్ మరిన్ని వసతులు

### -ఈస్టుకోస్తు రైల్వే జీఎం పరమేశ్వర్ ఆదేశాలు -వాల్తేరు డీఆర్‌ఎంతో కలసి పర్యవేక్షణ



**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఈస్టు కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ కోరాపుట్-కిరండూల్ సెక్షన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డబ్లింగ్ పనులు, కార్యాచరణ సామర్థ్యాలను నొక్కిచెప్పడం ద్వారా సమగ్ర తనిఖీని చేపట్టారు. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్, చీఫ్ ట్రాక్ ఇంజనీర్ కె. దనుంజయ రావు, చీఫ్ ఫ్రైట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ దిబ్బంజన్ రాయ్ పలు విభాగాల సీనియర్ అధికారులతో కలిసి జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ ట్రాఫిక్ త్రూపుట్ మరియు ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడంలో కీలకమైన వివిధ అంశాలను సమీక్షించారు. సెక్షన్‌లోని ట్రాఫిక్ సౌకర్యాల పనులతో పాటు అనేక క్లిష్టమైన ప్రాంతాలను తనిఖీ కవర్ చేసింది. జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ట్రాఫిక్ నిర్వహణ కార్యక్రమాలు సరుకు రవాణా రైలు కదలికను మెరుగుపరచడం, సమర్థవంతమైన కార్గో నిర్వహణ కోసం నిర్గమాంశను మెరుగుపరచడానికి ఉద్దేశించిన కార్యాచరణ వ్యూహాలను నిశితంగా అంచనా వేశారు. విభాగం అంతటా మిగతా 2లో

### కోడి కత్తి ఘటనలో కేకే రాజు,
# అదీప్ రాజులను కూడా కోర్టులో ప్రవేశ పెట్టాలి

### -విప్లవ దళిత సంఘం డిమాండ్ -కోడి కత్తి కేసు జూలై 4కు వాయిదా -ఎమ్మెల్యే జగన్ సాక్ష్యం చెప్పాల్సిందేనన్న న్యాయవాది సలీం

**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పై జరిగిన కోడి కత్తి దాడి కేసులో శుక్రవారం ఎన్ ఐ ఎ కోర్టులో విచారణ జరిగింది... బెయిల్ మీద ఉన్న నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు కోర్టుకు హాజరు కాగా బాధితుడు, ప్రాసిక్యూషన్ ప్రధాన సాక్షి మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే వై యస్ జగన్ మోహన్ రెడ్డి యదావిధిగా కోర్టుకు గైరుహాజరు అయ్యారు. కేసును జూలై 4 వ తేదీకి వాయిదా వేశారు... దీనిపై న్యాయ వాది సలీం మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాను అడ్డు పెట్టుకొని కోర్టులకు హాజరుకాకుండా ఐదేళ్లు తప్పించుకున్నారని , ఇప్పుడు సాధారణ ఎమ్మెల్యే గా కోర్టు నుండి తప్పించుకోలేరని కోడి కత్తి మిగతా 2లో



## సీబీసీ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

సహాయ సంచాలకుడు షఫి మహమ్మద్, సిబిసి గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి రమేష్ చంద్ర, యోగా శిక్షకురాలు డాక్టర్ టివిఆర్ చంద్ర, విశాఖపభుత్వ మహిళా కళాశాల, క్రిష్ణ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, యోగాభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ బహుమతులు ప్రధానం చేశారు. యోగా ప్రదర్శనకు ఆదరణ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సెంట్రల్ కమ్యూనికేషన్ బ్యూరో బీచ్ రోడ్డులోని యోగా విలేజీ వద్ద నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉచిత చిత్ర ప్రదర్శనకు విశేష ఆదరణ లభించింది. ఈ చిత్రపద్రర్శనలో భాగంగా ప్రధాని నరేంద్రమోది శ్రీనగర్ లో నిర్వహించిన యోగాను ఎల్సిడి ద్వారా ప్రదర్శించడం జరిగింది. యోగా శిక్షకులు స్థానిక విద్యార్థులకు యోగాలో అవగాహన కల్పించడంతో పాటు యోగాలో మెలకువలు నేర్పిస్తున్నారు.

## కోరాపుట్-కిరండూల్ సెక్షన్ మరిన్ని వసతులు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కోరాపుట్–కిరండూల్ మార్గంలో జైపూర్, కమ్లూర్, జగదల్‌పూర్ మరియు కిరండూల్‌తో సహా పలు స్టేషన్‌లను సందర్శించారు. వెయిటింగ్ హాళ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సిబ్బంది లాబీలు మరియు రన్నింగ్ రూమ్‌లు వంటి ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ స్టేషన్‌ల భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో అంతర్దృష్టులను సేకరించేందుకు రైల్వే సిబ్బంది మరియు ప్రయాణీకులతో సంభాషించారు. జనరల్ మేనేజర్ విభాగం యొక్క వివరణాత్మక విండో ట్రైలింగ్ తనిఖీని నిర్వహించారు, డబ్లింగ్ పనులు, వంపులు, వంతెనలు, సొరంగాలు మరియు భద్రతా చర్యల పురోగతిని నిశితంగా పర్యవేక్షించారు.

## కోడి కత్తి ఘటనలో కేకే రాజు, అదీప్ రాజులను కూడా కోర్టులో ప్రవేశ పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

కేసు లో కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాల్సిందే నన్నారు. విదసం నేత వెంకట రావు మాట్లాడుతూ కేసుల విషయంలో పోలీసులు పక్షపాత ధోరణి విడనాడాలని కోడి కత్తి ఘటన లో నమోదు అయిన రెండో కేసు లో నిందితులు కే కే రాజు, అదీప్ రాజు తదితర వైసీపీ నాయకులను కూడా కోర్టులో ప్రవేశ పెట్టాలనీ డిమాండ్ చేసారు.. కేసు నమోదు పై కనీసం విచారణ జరిపిన దాఖలాలు లేవన్నారు . జన పల్లి శ్రీనివాసరావు పై 648 నంబరుతో కేసు నమోదు కాగా జగన్ పై దాడికి నిరసనగా హై వే లో వాహనాల అద్దగింత, భారత క్రికెట్ ఆటగాళ్లు బస్సు పైనా, పోలీసు వాహనం పై దాడి చేసి అద్దాలు పగలగొట్టిన ఘటనలో అదే రోజు 649 నంబరు తో పోలీసులు నమోదు చేసిన రెండో కేసు ఏమయిందని వెంకటరావు ప్రశ్నించారు. పోలీసు కేసుల్లో దళితులకు ఒక రూలు, వైసీపీ నేతలకు ఒక రూలా అని నిలదీశారు.. కే కే రాజు, ఆదీప్ రాజు తదితర వైసీపీ నాయకులు పై పెట్టిన కేసు కనీసం కోర్టు కు చేరలేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పెండింగులో లో ఉన్న కేసులపై నెలనెలా సమీక్షలు జరిపే పోలీసు వ్యవస్థ కేకే రాజు పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా జగన్ పై దాడిలో రెండో కేసు లో పోలీసులు అవసరమైతే రివ్యూ పిటీషన్ వేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జాజి ఓంకార్, బల్ల కుమార్, బోడా పాటి శామ్యూల్ కుమార్ , జనపల్లి సుబ్బరాజు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులా?.. వీధి రౌడీలా?

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు మరిచి విచ్చలి విడతనాన్ని నాగరికతగా అనుకుని విశృంఖల ప్రవర్తనతో వేగంగా ముందుకు కదులుతున్నారు. అడ్డుకోవలసిన తల్లిదండ్రులు, నియంత్రించి సన్మార్గంలో పెట్టవలసిన ఉపాధ్యాయులు, దండించవలసిన అధికారులు ఎవరికి వారు పట్టనట్టు వ్యవహరించడంతో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునారావృతం అవుతాయని సంఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తే ప్రశాంతమైన పట్టణంలో శాంతి భద్రతలు అదుపులోకి వస్తాయని పట్టణ ప్రజల అభిప్రాయపడుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలోచదువుతున్న విద్యార్థులపై ఆ కళాశాల యాజమాన్యాలు సరైన చర్యలు చేపట్టాలి.

## వరి విత్తనాలు పంపిణీ కోసం ఎదురు చూస్తున్న రైతులు



**పద్మనాభం, జూన్ 21, మేజర్‌న్యూస్:** మృగశిర కార్తె ప్రారంభం నుండి ఇటీవల కురుస్తున్న వర్షాలకు రైతులు ఖరీఫ్ సీజనకు సంబందించి వరి నారు మడులను సిద్దం చేయడంలో నిమగ్నమయ్యారు. అయితే తొలకరి నువ్వుపంట పోవడంతో రైతులు ముందుస్తుగా వరి నారుమడులను గత పది రోజుల నుండి దుక్కులు దున్ని , సేంద్రీయ ఎరువులు వేసి సిద్దం చేసారు. దీంతో విత్తనాలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే విత్తనాలు వేసే సమయం ముంచుకొస్తున్నా ,ఆర్.బి.కె.లో వరి విత్తనాలు సిద్దంగా ఉన్నా అధికారులు, పాలకులు మాత్రం విత్తనాలు పంపిణీకి ముందుకు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం త్వరలో విత్తనాలు సరఫరా చేయకపోతే విజయనగరం నుండి తీసుకురావడానికి రైతులు సన్నద్దమవుతున్నారు. విత్తనాలు ముందస్తుగా సరఫరా చేస్తే వాటిని శుద్ధి చేసి,మొలకత్తించడానికి కూడా వారం రోజులు సమయం పడుతుందని రైతులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ,పాలకులు స్పందించి వరివిత్తనాలను త్వరలో పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

## యోగా వేడుకల్లో కార్పొరేటర్ ముమ్మన




**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొన్నారు. ఇక్కడి సుజాతనగర్ 80 ఫీట్ రోడ్డు దాట్ల కన్వెన్షన్ హాల్‌లో ఆయన మాట్లాడుతూ చిన్న నాటి నుంచే యోగా అభ్యాసం చేయడం వల్ల మానసిక శక్తి తగ్గుతుందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్ సుందర్ సింగ్ (ఐఆర్ఎస్) కూడా మాట్లాడారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ దివ్య ట్రస్ట్ గురువులు డాక్టర్ రాపర్తి శ్రీను తదితరులు పాల్గొని యోగా ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. విద్యార్థులతో సాంస్కృక కార్యక్రమాలు నిర్వహించారు.

# యోగాను నిరంతర అభ్యాసంగా మార్చుకోలి

(మొదటి పేజీ తరువాయి)

ఎం గణపతి రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుంచే యోగాభ్యాసాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని, నిరంతర సాధన చెయ్యాలని, నేటి జీవన విధానంలో నిత్యం అధిక ఒత్తిడులను ఎదుర్కొం టున్నామని, తద్వారా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముందని తెలిపారు. ఇటువంటి తరుణంలో యోగా చక్కని పరిష్కారమని, యోగాతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. యోగా వలన నూతనోత్తేజం లభిస్తుందని, దీనివలన మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు అవకాశం కలగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని జిల్లా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆయుష్ శాఖ శ్రీకాకుళం , సీనియర్ మెడికల్ ఆఫీసర్, మాట్లాడుతూ, ఆయుష్ శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ ఆదేశాల మేరకు, యోగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని, యోగా మన జీవితంలో ఒక భాగం కావాలని, ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని, యోగా వలన బిపి,సుగర్, మూనసిక రోగాల నుండి దూరం చేసుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన నిర్వాహకులైన ఆయుష్ శాఖ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, నెహ్రూ యువ కేంద్ర, యువజన సర్వీసుల శాఖ, పతాంజలి, వాకర్స్ క్లబ్, వెల్ నెస్ కేంద్రాలు, యోగా క్లబ్, జిల్ ఫౌండేషన్ తదితరులందరికి జిల్లా రెవిన్యూ అధికారి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.పి.జగదీష్, డా. ఉత్తం రాజ్, డా.నైటింగేల్, డా.సీత, గురువు మురళీ, నంబాల కల్పన కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 1500 మంది యోగా అభిమానులతో సుమారు 45 నిమిషాలు వివిధ యోగాశనాలు వేయించారు. జిల్లా రెవిన్యూ అధికారి కార్యక్రమంలో పాల్గొన్న అందరితో సంకల్పం చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి జడ్జి పప్పల జగన్నాథం, జిల్లా విద్యాశాఖధికారి వెంకటేశ్వరరావు, మెప్మా పి. డి కిరణ్, ఆర్ఐఓ దుర్గా ప్రసాద్, ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్.పి. జగదీష్,ఉత్తరాజు, యువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్యనిర్వహణాధికారి బి.వి.ప్రసాదరావు,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, నెహ్రూ యువ కేంద్ర జిల్లా సమన్వయకర్త ఉజ్వల్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశవ రావు, ప్రభుత పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, జి.ఎన్ జువెలరీస్ ప్రతినిధి, ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొక్యాన మురళీ, ఆయుష్ శాఖ అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, వాకర్స్ క్లబ్, యోగా శిక్షణా కేంద్రాల సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.

# అతిసారం వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆయా జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు వీసీ ముగిసిన అనంతరం జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఎంఅండ్‌హెచ్వో, ఎం.హెచ్.వో., డీ.ఎం.వో, జడ్పీ సీఈవో, డీపీవో, డీఈవో, ఐసీడీఎస్ పీడీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఈఈలతో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున తన ఛాంబర్లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా పలు అంశాలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. జిల్లాలో అతిసారం వ్యాప్తి చెందకుండా, డెంగీ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి తాజా పరిస్థితులను గమనించాలని నిర్ణీత సమయంలో నివేదికలు అందజేయాలన్నారు. సంబంధిత విభాగాల కింద స్థాయి అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలని, కార్యాచరణ రూపొందించుకొని చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లీకవుతున్న, పాడైపోయిన పైప్ లైన్లను తనిఖీ చేయాలని సూచించారు. వర్షపు నీరు గానీ, వాడకం నీరు గానీ ఒకే చోట నిలిచిపోకుండా డ్రైన్లోకి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని చెప్పారు.

తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలని, దోమలు, క్రిములు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గంబూషియా, ఆయిల్ బాల్స్ సాయంతో దోమల లార్వా వృద్ధి చెందకుండా చూడాలని పేర్కొన్నారు. తాగునీటి ట్యాంకులు, పైప్ లైన్లు, చేతి పంపులు, బోరు బావులను తనిఖీ చేయాలని, నీటి నాణ్యత ప్రమాణ పరీక్షలు నిర్వహించాలని ఆయా విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మరమ్మతులు చేపట్టాల్సిన పైప్ లైన్లు, డయేరియా ప్రబలడానికి వీలున్న ప్రాంతాలను గుర్తించి రెండు రోజుల్లో నివేదికలు సమర్పించాలని చెప్పారు. మురుగు నీటి కాలువలను శుభ్రపరచాలని, నీరు ఒకేచోట నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల్లో డెంగీ కిట్లు ఉండేలా చర్యలు చేపట్టాలని డీఎం అండ్ హెచ్వోకు, డీఈవోకు చెప్పారు.

**డయేరియాపై రెండు నెలల అవగాహన కార్యక్రమం**

డయేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించుకోవాలని డీఎం అండ్ హెచ్.వోకు సూచించారు. జూన్ 14 నుంచి ఆగస్టు 16వ తేదీ వరకు ప్రత్యేక కార్యాచరణ ద్వారా స్టాప్ డయేరియా పేరుతో అవగాహన శిబిరాలు నిర్వహించాలని, డయేరియాపై విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు.

**డయేరియా, డెంగీ కేసులు నమోదైతే సమాచారం ఇవ్వాలి..!**

జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రుల్లో డయేరియా, డెంగీ కేసులు నమోదైనట్లయితే సంబంధిత వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించాల్సి ఉంటుందని సమావేశంలో భాగంగా కలెక్టర్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన తుది కార్యాచరణ రూపొందించి చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు లేదా సంస్థల్లో వర్షపు నీరు గానీ, వాడకం నీరు గానీ నిలిచిపోయే లోతట్లు ప్రాంతాలు ఉంటే వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం, నిస్తేజం వహించరాదని, కేసులు నమోదైతే వాటిని పూర్తిగా పరిష్కరించే వరకు ఫాలో అప్ చేయాలని సూచించారు.

**అంగన్వాడీల్లో ఓ.ఆర్.ఎస్., జింక్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి..!**

డయేరియా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 0–5 సంవత్సరాల లోపు వయసు ఉండే చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అప్రమత్తంగా ఉండాలని ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్., జింక్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. చిన్నారులకు వాటిని అందజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఎంహెచ్వో పి. జగదీశ్వరరావు, ఎం.హెచ్.వో. నరేశ్ కుమార్, జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు, డీపీవో శ్రీనివాసరావు, డీఈవో ఎల్. చంద్రకళ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఈఈ వెంకట చౌదరి, డీ.ఐ.వో డా. జీవన రాణి, ఐసీడీఎస్ పీడీ జి. జయదేవి పాల్గొన్నారు.

## శారీరక, మానసిక రుగ్మతలను యోగ సాధనతోనే అధిగమించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

యోగ ఆరోగ్యం సాధనతోనే అధిగమించవచ్చునన్నారు. శారీరక, మానసిక సమస్యలను సమన్వయం చేసేందుకు యోగా మంచి సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన అతి ముఖ్యమైన సంపదల్లో యోగా సాధన ఒకటి అన్నారు. యోగాను పురాతన కాలంలోనే మన భారతీయులు సాధనచేసి, దాని విశిష్టతను ప్రపంచానికి తెలియజేసారన్నారు. నేడు యోగా ప్రాసత్యాన్ని యావత్తు ప్రపంచం గుర్తించిందని, అనేకమైన మానసిక, శారీరక రుగ్మతలను దూరం చేసేందుకు యోగాను మించిన చికిత్స ఏమీ లేదన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజూ 30 నిమషాలు సమయమైనా యోగ సాధన చెయ్యాలన్నారు. యోగ సాధన వలన శ్వాసకోస సంబంధిత వ్యాధులతోపాటు, డయాబిటిస్, బ్లడ్ ప్రజర్ మరియు ఇతర వ్యాధులు కూడా నయం అవుతాయన్నారు. మానసిక ఒత్తిడిని, ఉద్యోగ ఒత్తిడిని తట్టుకొనేందుకు పోలీసు సిబ్బంది, అధికారులు తప్పనిసరిగా ప్రతీరోజూ యోగా సాధనవిధిగా చెయ్యాలన్నారు. అనంతరం, యోగా శిక్షకులు ఎం. దుర్గా ప్రసాద్ పర్యవేక్షణలో డిఎస్పీలు, సిఐలు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది యోగ సాధన చేసారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ట్రాఫిక్ డిఎస్పీ డి. విశ్వనాథ్, డిసిఆర్బి సిఐ జె. మురళి, రూరల్ సీఐ ఎం.శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు ఎన్. గోపాల నాయుడు, రమేష్ కుమార్, పలువురు ఎస్ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్ఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, ఎస్‌ఎఫ్ సిబ్బంది మరియు ఆర్మ్డ్ రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శోభాయమానంగా వేంకటేశ్వర స్వామి తెప్పోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

సమేత స్వామి వారు పల్లకీలో వేంచేయగా వేద పండితులు,అర్చక స్వాములు ఎదురు సన్నాహం, కొట్నాల ఉత్సవమును అత్యంత ఆసక్తిగా నిర్వహించి రక్తి కట్టించారు.ఆ తరువాత స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా సముద్ర తీరానికి తీసుకువెళ్లారు. పూలతో నేత్రపర్వంగా అలంకరించిన లాంచీలో స్వామివారిని వేంచేయించారు.పోర్టు సమకూర్చిన లాంచీలు స్వామి వారు విహరించిన లాంచీని అనుసరించాయి. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోవిందా.. గోవిందా.. అంటూ భక్తులు చేసిన హరినామస్మరణతో సాగరం మారుమ్రోగింది. ఈ వేడుకలో దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనర్ కె. శిరీష,ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు వేద పండితులు అర్చకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలు డ్యూటీ బాగా చేశారు

### సిబ్బందిని ప్రశంసించిన వెస్ట్ ఏసీపీ



**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించారంటూ వెస్ట్ ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి పోలీస్ సిబ్బందిని కొనియాడారు. మాధవధార లాస్ట్ బస్టాప్‌లోని గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం పోలీసు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో బడా ఖానా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి క్రైం డీసీపీ వెంకటరత్నం, క్రైం ఏసీపీ శ్యామలరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి సిబ్బంది సేవల్ని అభినందించారు. వెస్ట్ క్రైం సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు, ఎయిర్‌పోర్ట్ సీఐ చక్రధర్, గోపాలపట్నం సీఐ సురేష్‌తో పాటు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది (క్రైం, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలు) పాల్గొని ఆనందించారు.

## డబ్బీరు గాయత్రికి పురస్కారం



**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఏవీఎన్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా పని చేస్తున్న డబ్బీరు గాయత్రికి మరో పురస్కారం లభించింది. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 16న నిర్వహించిన శ్రీశ్రీ కళావేదిక 135వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో భాగంగా గాయత్రికి ఈ పురస్కారం అందజేశారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా గాయత్రికి జ్ఞాపిక, ధృవీకరణ పత్రం అందజేశారు.

## నిత్య జీవితంలో యోగ ఒక భాగం కావాలి



**పరవాడ, జూన్ 21, మేజర్‌న్యూస్:** యోగ నిత్య జీవితంలో ఒక భాగం కావాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి ఎం. వెంకట లక్ష్మమ్మ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలం లోని వాడ చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ప్రాధాన్యత అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు. యోగా తో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆనందం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా యోగాసనాలు చక్కగా ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ దివాకరరావు, హెచ్ఎం పందిరి కణకేశ్వర రావు, పి డి బీ .అన్నాజీరావు, ఎస్. కూర్మారావు, వరలక్ష్మి, ఎస్ ఎన్ రెడ్డి, సౌజన్య, విక్టోరియా ఫ్రాన్సిస్, రమేష్ బాబు, శ్యాంసుందర్, అప్పలనాయుడు, సన్యాసి నాయుడు, అప్పల రాజు, ఇందిరా, ఉమ, అరుణజ్యోతి, సుజాత, కామేశ్వరి, మంగవేణి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జయతి గ్రామంలో విత్తన పంపిణీ కార్యక్రమం



**మెంటాడ, జూన్ 21, మేజర్‌న్యూస్:** మండలంలోని జయతి గ్రామంలో రైతు కేంద్రంలో ఖరీఫ్ సీజన్ సంబంధించి విత్తన పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు సతివాడ నారాయణరావు అగ్రికల్చర్ అసిస్టెంట్ రహిమాన్ సమక్షంలో రాయితి విత్తనాలు రైతులకు అందజేశారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విత్తన రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ విత్తనాలు 11 21 రైతులు సచివాలయంలో ఆన్లైన్ చేసుకుని తీసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అధితికి అభినందనలు



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 21, మేజర్‌న్యూస్:** విజయనగరం ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజును శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు పిల్లా విజయ్ కుమార్, అవనాపు విజయ్ అమరావతిలో కలిసి అభినందనలు భవిష్యత్తులో ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అదితిని కలిసి అభినందించిన వారిలో మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు, టిడిపి నాయకులు రౌతు చంటి, ఈగల అజయ్, దత్తి సోము నాయుడు, కాళ్ళ రఘు, బేత రవి తదితరులు పాల్గొన్నారు. తదితరులు ఉన్నారు.

## శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీ



**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కొలువైవున్న కనకదుర్గ అమ్మవారిని విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకున్నారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శుక్రవారం సాయంత్రం అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం తదనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో శుక్రవారం నుంచి ప్రజా పాలన కొనసాగుతుందని, నియంత పాలనకు చరమ గీతం పాడిన ప్రజల తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాను న్న రోజులలో సంక్షేమం తో పాటు అభివృద్ధి లో రాష్ట్రం పరుగులు తీస్తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దలు

## యోగా ప్రాధాన్యతను తెలుసుకుందాం

### -శారీరక, ఆరోగ్య ప్రయోజనాలను పొందుదాం
### -జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 21, మేజర్‌న్యూస్:** ప్రతిరోజు యోగా అభ్యసించడం ద్వారా శారీరికంగా, మానసికంగా ఉల్లాసాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం గవరపాలెం, పార్కు సెంటర్, బీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో ఆయుష్ విభాగం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగా దినోత్సవ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కేవీ మురళి కృష్ణతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా విశిష్టతను, ప్రాధాన్యతను అందరూ తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజూ యోగాను అభ్యసించాలని హితవు పలికారు. నేటి పరిస్థితులలో యోగాకు మరింత ప్రాధాన్యత ఇస్తూ రోజువారీ దినచర్యగా పాటించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. యోగ ద్వారా ఎన్నో మంచి ఫలితాలు ఉన్నాయని, మనుషులకు శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. పాశ్చత్య పోకడల ప్రభావం నుంచి సమాజం బయట పడాలంటే యోగా ఒక్కటే సరైన మార్గమని, దాన్ని అందరూ అనుసరించాలని పేర్కొన్నారు. మందులు కూడా ఇవ్వని అద్భుత ఫలితాలను యోగా, ధ్యానం ఇస్తాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, యోగ సంఘ సభ్యులు, బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు, విద్యార్థులు, ప్రజలు యోగాసనాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి ప్రభాకర్ రావు, డీఈవో వెంకటలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతలక్ష్మి, ఆయుష్ శాఖ సిబ్బంది, బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు, పాల్గొన్నారు.

# దివ్యాంగులు పారా అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని తమ సత్తా చాటాలి

### రాష్ట్రస్థాయి 5వ సబ్ జూనియర్ జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రికను ఆవిష్కరించిన విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ కే.మయూర్ అశోక్

**విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం వేదికగా పోలీస్ బేరక్స్ గ్రౌండ్ నందు ఈ నెల 30 తేదీ నుంచి ప్రారంభం కానున్న 5 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రికను జిల్లా జాయింట్ కలెక్టర్ కే.మయూర్ అశోక్ శుక్రవారం ఆవిష్కరించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీలకు అన్ని జిల్లాల నుంచి దివ్యాంగ పారా క్రీడాకారులు పాల్గొని మీ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే పారా దివ్యాంగ క్రీడాకారులు ఈ క్రింద ఇవ్వబడిన 7013569514, 9390131777 నంబర్లకు సంప్రదించి వెంటనే మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ వై.శ్రీనివాస్ గౌడ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి రామస్వామి, బి.గణేశ్ టి.ఉదయ్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్



**విజయనగరం, జూన్ 21, మేజర్‌న్యూస్:** వినియోగించు కోవాలని, గౌ శ్రీ బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు తెలియజేసిరి, ఈ జాతీయ లోక్ అదాలత్ ఉమ్మడి జిల్లాలైన, విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలోని వున్నా అన్ని కోర్టు లలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును, ఈ జాతీయ లోక్ అదాలత్ లో పలు సివిల్ మరియు క్రిమినల్ కేసులు శాశ్వతంగా పరిష్కరించబడును, మరియు రాజీ పడదగిన క్రిమినల్ కేసులను, మోటార్ ప్రమాద భీమా కేసులు, బ్యాంకు కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మనీ కేసులు, ప్రామిసరీ నోట్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, ఎక్సైజ్ కేసులు, ల్యాండ్ కేసులు, కుటుంబ తగాదాలు వాటర్ కేసులు, మున్సిపాలిటీ కేసులు మరియు ప్రి లిటిగేషన్ కేసులు, ఇరు పార్టీల అనుమతితో రాజీ మార్గంలో శాశ్వత పరిష్కారం జరుపబడును అని గౌ జిల్లా న్యాయ మూర్తి గారు తెలియజేసిరి ఈ కార్యక్రమం లో గౌ శ్రీమతి కె. విజయ కళ్యాణి, సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు పాల్గొనిరి.

# స్కూటీలోని 45000 మాయం

**నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో సుజుకి షోరూం ఎదురుగా ఉన్న శ్రీ హనుమాన్ ట్రేడర్స్ వద్ద జమ్ము గ్రామానికి చెందిన బి. గోవిందరావు అనే వ్యక్తి తన స్కూటీలో 45 వేల రూపాయలు ఉంచి వ్యక్తిగత అవసరం పై షాప్ లోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి స్కూటీ లో ఉన్న 45 వేల రూపాయలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. స్కూటీ లోని డబ్బులు మాయమవడం పట్ల దిగ్భ్రాంతి గురైన గోవిందరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ శౌరిపై కేసు నమోదు



**నర్సీపట్నం అర్బన్, జూన్ 21, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం కేడీపేట రోడ్డులో ఉన్న డి ఎం కె ప్రైవేట్ ఒకేషనల్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ శౌరి ( 35 )విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఘటన నేపథ్యంలో గురువారం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ కాంతి కుమార్ తెలిపారు. మాకవరపాలెం మండలానికి చెందిన యువతి కళాశాలలో రెండవ సంవత్సరం వెటర్నరీ కోర్సు చదువుతోంది. ఈ నేపథ్యంలో గురువారం ఆమెతో కళాశాల ప్రిన్సిపాల్ గదిలో అసభ్యంగా ప్రవర్తించినట్లు యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ప్రిన్సిపాల్ గత చరిత్ర పైన ఎంక్వయిరీ చేస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్ తెలిపారు.

## ఏపీ మోడల్ స్కూల్‌లో ఘనంగా యోగా దినోత్సవం



**నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పైడి ప్రవీణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలాకి మండల విద్యాశాఖ2 అధికారి లింగరాజు హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. నీలం మాట్లాడుతూ యోగాసనాల వల్ల శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందుతుందని, వ్యక్తి జీవితంలో ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు కేటాయించిన వైద్యునితో పని లేకుండా శారీరక ఆరోగ్యం పొందవచ్చని, యోగా ఒక దినచర్యగా అలవాటు చేసుకుని ఆరోగ్యప్రదమైన జీవితాన్ని ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన వీఆర్వోల సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు



**నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజ్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ అప్పలనాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియా లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారుల సమస్యలను రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకొచ్చిన రాష్ట్ర కార్యవర్గం దీనిపై స్పందించిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ త్వరలో ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# గొండు శంకర్ అను నేను..




**శ్రీకాకుళం, జూన్ 21, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గం శాసనసభ్యునిగా రికార్డు మెజారిటీతో విజయం సాధించిన గొండు శంకర్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేసారు. ప్రొటెమ్ స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన ప్రారంభమైన 16వ శాసనసభ సమావేశాల్లో నూతనంగా ఎన్నికైన సభ్యులచే ప్రామాణస్వీకారం చేయించారు. అనంతరం స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. కాగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గొండు శంకర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మంత్రి కింజరాపు అచ్చెనాయుడు తదితరులు అభినందించారు.

# ప్రశ్నాపత్రాల లీకుల బాధ్యులను కఠినంగా శిక్షించాలి



**పార్వతీపురం రూరల్, జూన్ 21, మేజర్‌న్యూస్:** నీట్, నెట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకులతో విద్యార్థుల నష్టం ప్రమాదమని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, కమిటీ సభ్యులు బి. సూరిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. వ. రమణ మాట్లాడుతూ నీట్, నెట్ అక్రమాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రిగా కొనసాగే నైతిక అర్హత ధర్మేంద్ర ప్రధాన్ కోల్పోయారని తక్షణమే ఆయినా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ నిర్వహణలో ఘోర వైఫల్యానికి కారణమైన ఎన్టిఏను రద్దు చేయాలని .అవకతవకలు, యుజిసి నెట్.. 2024 రద్దు భవితరంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా ఈ పరీక్షలు రాసిన విద్యార్థులు తాము సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) విఫలమైందన్నారు. ఎన్నో ఆశలతో ఏళ్ల తరబడి కష్టపడి చదివితే వారి భవిష్యత్ లీకులతో నాశనమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

### -జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్
### -ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**విజయనగరం బ్యూరో, జూన్ 21, మేజర్‌న్యూస్:** యోగా సాధన ద్వారా చక్కని శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ యోగా చేయవచ్చునని, ఎవరికీ ఎటువంటి పరిమితులు లేవని అన్నారు. అద్భుత ఫలితాలను ఇచ్చే యోగా ఇప్పుడు విశ్వవ్యాపితం అయ్యిందని చెప్పారు. ఇందుకు మన ప్రధాని నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ యోగాను అభ్యసించడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం స్థానిక రాజీవ్ క్రీడా మైదానంలో శుక్రవారం ఘనంగా జరిగింది. "స్వయం మరియు సమాజం కోసం యోగా"అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించిన యోగా డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ హాజరయ్యారు. ఆయన స్వయంగా యోగాసనాలు వేయడమే కాకుండా, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీఒక్కరినీ అభినందించారు. యోగా గురువులు ఉషారాణి, శ్రీనివాస్, సదాశివ సుందరరావులను సత్కరించారు. తిరుమల మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఆయుష్, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ, సెట్విజ్, ఎన్‌వైకె శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ వెంకటేశ్వర్రావు, డిప్యుటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ వరప్రసాద్, నేచురోపతి వైద్యులు డాక్టర్ చైతన్య స్వప్న, ఎన్‌వైకె ఏఓ పృధ్వి, తిరుమల సూపరింటిండెంట్ డాక్టర్ షరీన్, వివిధ శాఖల ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# యోగతోనే మానసిక, శారీరక ఆరోగ్యం

### :యోగ శిక్షకురాలు బంకుపల్లి సుమబాల



**నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నరసన్నపేట పట్టణంలోని కళాశాల మైదానంలో ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్వ చైతన్య యోగా శిక్షణ మండలి అధ్యక్షురాలు, యోగా శిక్షకురాలు బంకుపల్లి సుమబాల నేతృత్వంలో పట్టణంలో గల యోగా అభ్యాసకులు యోగాసనాలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వ్యక్తి జీవితంలోనూ యోగ అంతర్భాగం కావాలని ఆరోగ్యానికి, అందానికి, ఆనందానికి, ఆయుష్షుకు యోగ ముఖ్య సాధనమని దీర్ఘకాలిక రోగాలను నయం చేసి ఆరోగ్యాన్ని అందించే యోగ అభ్యసన వల్ల ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుంది. యోగ అభ్యసన వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారు అభ్యసించవచ్చునని శిక్షకురాలు సుమబాల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న అక్షిత గాయత్రి అద్భుతమైన యోగాసనాలు ప్రదర్శించి పలువురిని ఆకర్షించింది. సూర్య పతాంజలి యోగా కేంద్రం శ్రీదేవి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఈమె సౌత్ ఇండియా యోగ పోటీలలో ద్వితీయ స్థానాన్ని సంపాదించింది. అక్షిత గాయత్రీ ప్రదర్శన తిలకించిన నరసన్నపేట యోగ అభ్యాసకులు, పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో యోగ అభ్యాసకులు స్థానికులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### పార్వతీపురం జిల్లా జడ్జి దామోదరరావు



**బొబ్బిలి, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఈ నెల 29 నా జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని పార్వతీపురం రెండో అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి కోర్టు సమావేశం హాలులో సీనియర్ సివిల్ జడ్జి ఎస్. అరుణ శ్రీ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం. మోహిని రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దామోదరరావు గారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి న్యాయవాదులు అందరూ కృషి చేయాలని కోరారు. బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీ సంబంధించిన క్రిమినల్ కేసులు పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. అలాగే శుక్రవారం కోర్టు ప్రాంగణంలో కోర్టు పరిధిలో ఉన్న పెండింగ్ కేసులు పరిష్కారం నకు కక్షిదారులు కు సత్వర న్యాయం కోసం కృషి చేయాలని బొబ్బిలి సిఐ నాగేశ్వరరావు, ఎస్ బి ఎస్ఐ లు, న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో సివిల్, మరియు క్రిమినల్, ఫ్రీ లిటిగేషన్ ఇరువర్గాలు రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారం చేసుకుంటే విలువైన సమయం డబ్బు ఆదా అవుతుందని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి మండల నాయి సేవా సంస్థ చైర్మన్ టి వాసుదేవన్ కక్షిదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.మండల నాయి సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి. మురళి మోహన రావు, కె. సింహాచలం బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం : యోగా శిక్షకులు రవి



**నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని కొన్ని అలవాట్లు జీవన శైలిని ఆరోగ్యవంతంగా చేస్తాయి ప్రముఖ యోగా శిక్షకులు రవి అభిప్రాయపడ్డారు .వాటిల్లో కొన్నింటి ద్వారా ఫిజికల్ ఫిట్నెస్ సాధించొచ్చు,అలాంటివాటిలో సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే ఆయుధంగా యోగాకి పేరుందని,శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు మానసిక ఆరోగ్యం కూడా అందిస్తుంది ప్రపంచంలో నే భారత దేశం యోగాకి హక్కులందుకున్నామని దీన్ని గర్వంగా చెప్పుకోవాలన్నారు.ప్రపంచయోగే డే జూన్ 21 అని ప్రధానమంత్రి మోదీ వెల్లడించిన విషయం తెలిసిందే యోగా శిక్షకులు రవి అన్నారు.ఆరోగ్యవంతులుగా మారేందుకు ప్రతి ఒక్కరం యోగాను పాటిద్దామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ దక్కేలా చేసిన ఘణత మన భారతీయ సంస్కృతి కావడం పౌరుడిగా గర్వపడుతున్నానన్నారు. యోగాని అలవాటుగా చేసుకుంటే వృద్ధాప్యం వచ్చినా ఇమ్యూనిటీ పవర్ పెంచడంతో పాటు రక్తప్రసరణ సజావుగా సాగేలా చూసే సత్తా ఒక్క యోగాకే ఉందన్నారు.శరీరానికి, మెదడుకు మధ్య ఉన్న బంధాన్ని దృఢంగా ఉంచడానికి యోగా ఎంతగానో ఉపయోగాపడుతుంది క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన దూరం అవుతాయి. ఇది స్టడీ ద్వారా తేలింది కూడా. బీపీ ,షుగర్ వంటి వ్యాధులు దూరమవుతాయన్నారు.

# బకాయి వేతనాలు చెల్లించకపోతే సమ్మె లోకి వెళ్తాం




**అనకాపల్లి, జూన్ 21, మేజర్‌న్యూస్:** కసింకోట మేజర్ పంచాయతీ వద్ద శుక్రవారం ఏ.పీ. గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం ) కసింకోట పారిశుద్ధ్య కార్మికులు ఐదు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని లేనిచో సమ్మెలోకి వెళ్తామని ధర్నా చేసి సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష , కార్యదర్శులు కే.రామాజీ, జి.వెంకటరమణ, కోశాధికారి కె.దేవుడు, సి.ఐ. టి.యు. జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు 2024 జనవరి నుండి చెల్లించవలసిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మేజర్ పంచాయి తీ అయిన కసింకోట గ్రామ పంచాయితీ పరిధి లో సక్రమంగా తమ విధు లు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులను ప్రభు త్వాలు కానీ, అధికారులు గానీ, పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహమ్మారి ప్రాణాంతక కరోనా సమయంలో కూడా పారి శుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పురప్రజల ప్రాణ రక్షణ కోసం వీధిలన్నిటిని శుభ్రం చేశారు. అయినప్పటికీ ప్రభు త్వాలు అప్పుడు గాని, ఇప్పుడు గాని పట్టించుకోలేదు. అట్టడుగు వర్గానికి చెందిన, దళిత వర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు తమకు ప్రతినెల సకాలంలో వేతనాలు అందక పోవడం వలన వడ్డీలకు అప్పులు తెచ్చి తీర్చలేని పరిస్థితుల్లో కుటుంబాన్ని పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డున పడుతున్నాయి అన్నారు. ప్రస్తుతం ఆరోనెల గడుస్తున్న సరే ఇప్పటికీ జీతాలు అందక పోతే మా కుటుంబాలు ఎలా పోషించుకోవాలని తమ బాధను వ్యక్తం చేశారు. ఉదయం 6 గంటలకు కసింకోట గ్రామ మేజర్ పంచాయతీ వద్ద పంచాయతీ సెక్రెటరీకి తమ సమస్యలు వినతి పత్రాన్ని అందజేద్దామని ప్రయత్నిం చారు. కానీ పంచాయతీ సెక్రెటరీ రాకపోవడం వల్ల సచివాలయ సెక్రెటరీ మాట ప్రకారం ఉదయం విధులు నిర్వర్తిం చారు. మధ్యాహ్నం రెండు గంటలకు వచ్చి వినతి పత్రాన్ని స్వీకరిస్తానని చెప్పిన పంచాయతీ సెక్రెటరీ రాకపోవడంతో ఫోన్లో సంభాషించి పంచాయతీ కార్యాల యంలో తమ సమస్యల వినత పత్రాన్ని అందజేశారు. కరోనా తర్వాత ఇప్పటి వరకు చేతి గ్లౌజులు, నూనెలు, సబ్బులు, యూనిఫారాలు, పనిముట్లు, పంచాయితీ కార్యాలయంలో మగ్గ పెడుతున్నారు. విన్నవించి ఇప్పటివరకు రావలసిన ఐదు నెలల బకాయి వేతనాలు (ప్రస్తుతం ఆరవ నెల నడుస్తుంది) తక్షణమే చెల్లించడానికి కృషి చేయాలని లేనిచో తమ విధులను నిలిపివేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓ.అప్పారావు డి.సూర్య అప్పారావు, ఈ. అర్జునమ్మ, ఈ.ఆదిలక్ష్మి, తదితర కార్మికులందరూ పాల్గొన్నారు.

## పోస్టాఫీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి

### పోస్టల్ సూపరింటిండెంట్ కె.శ్రీనివాస్




**విజయనగరం బ్యూరో, జూన్ 21, మేజర్‌న్యూస్:** పోస్టాఫీసు ద్వారా అందిస్తున్న పొదుపు, బీమా, ఐపిపిబి తదితర సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటిండెంట్ కె.శ్రీనివాస్ కోరారు. స్థానిక కంటోన్మెంట్ పోస్టాఫీసులో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన పోస్టల్ మెగా డే సందర్భంగా, వివిధ పథకాలు, సేవలపై ఆయన సమీక్షించారు. పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలు, పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సిబ్బంది అంతా కృషి చేయాలని కోరారు. ఐపిపిబి మేనేజర్ సతీష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు ప్రీమియం అకౌంట్స్, ప్రమాద బీమా గురించి వివరించి, ఈ పథకాలను వినియోగించుకొనేలా చైతన్య పరచాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో పొదుపు, బీమా, ఐపిపిబి విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందికి ఈ సందర్భంగా బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కంటోన్మెంటు శాఖ పోస్టుమాష్టర్ శంకర్‌నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారం చేసిన జిల్లా శాసనసభ్యులు





**విజయనగరం బ్యూరో, జూన్ 21, మేజర్‌న్యూస్:** జిల్లాకు చెందిన శాసన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అమరావతిలో శుక్రవారం జరిగింది. శాసనసభలో ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి వీరిచేత ప్రమాణం చేయించారు. జిల్లాకు సంబంధించి మంత్రి హెూదాలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముందుగా శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అక్షరమాల ప్రకారం పేర్లను పిలవగా, మహిళా శాసన సభ్యులు విజయనగరం ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలిత కుమారి, నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి ప్రమాణం చేశారు. ఆ తరువాత రాజాం ఎంఎల్ఏ కోండ్రు మురళీమోహన్, చీపురుపల్లి ఎంఎల్ఏ కిమిడి కళావెంకటరావు, బొబ్బిలి ఎంఎల్ఏ ఆర్ఎస్ఎస్‌వికె రంగారావు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. జిల్లాకు చెందిన శాసనసభ్యులంతా తెలుగులో ప్రమాణ స్వీకారం చేయగా, ఒక్క అదితీ గజపతిరాజు మాత్రం ఆంగ్లంలో ప్రమాణం చేశారు.

## యోగా ద్వారా శరీరానికి ఎంతో మేలు



**బొబ్బిలి, జూన్ 21, మేజర్‌న్యూస్:** యోగా ద్వారా శరీరానికి, మనస్సు కు ఎంతో మేలు చేకూరుతుందని బొబ్బిలి బ్రహ్మ కుమారీష్ ఇన్చార్జి బికే. రాజేశ్వరి అక్కయ్య తెలిపారు. ఈ మేరకు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బొబ్బిలి బ్రహ్మ కుమారీస్ ఇన్ ఛార్జ్ రాజేశ్వరి అక్కయ్య రాజయోగ కార్యక్రమం ను బొబ్బిలి ప్రభుత్వ బాలికోన్నత పాఠ శాలలో, కోడి రామ్మూర్తి క్రీడా ప్రాంగణంలో మరియు పొట్టి శ్రీ రాములు స్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్కూల్ క్రీడా కోచ్ రావు శ్రీనివాస రావు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, హెచ్ ఎం లు లక్ష్మణరావు, జగదీష్ కుమార్ ఇన్ ఛార్జ్ లో. శ్రీదేవి, బ్రహ్మ కుమారీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో 250 మంది విద్యార్థులు, 50 మంది క్రీడాకారులు పాల్గొని లాభంను పొందారు. పాజిటివ్ ఆలోచనల తో విధంగా మన జీవితాన్ని ఆనందంగా తయారు చేసుకోవాలనేది తెలియచేశారు.

## నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆహారపొట్లాల పంపిణీ



**శ్రీకాకుళం, జూన్ 20, మేజర్‌న్యూస్:** సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, జయం పత్రికాధిపతి కొంక్యాన వేణుగోపాల్ జన్మదినం సందర్భంగా స్థానిక గొంటివీధిలో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. నగరానికి చెందిన పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సును కోరి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంలో కొంక్యాన వేణుగోపాల్ ఎల్లప్పుడూ ముందుంటున్నారని వారికి తమ సంస్థల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అన్నార్తులను ఆదుకోవడం వారి ఆకలిబాధ తీర్చడం మంచి విషయమని కితాబిచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందుంటున్న కొంక్యాన గోవిందరాజులు ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులను సారథ్యం వహిస్తున్న కొంక్యాన వేణుగోపాల్ను వారు అభినందించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఉర్లాం శివతేజ, సిక్కోలు సంస్థ సేవా సమితి నిర్వాహకులు పొడుగు చరణ్, రాజుయాదవ్, మదర్స్ హెల్పింగ్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ పైఏడి ప్రదీప్, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ప్రతినిధి నంది ఉమాశంకర్, భోగెల ఉమామహేశ్వరరావు, జిల్ ఫౌండేషన్ జాడ సాయి తదితరులు పాల్గొన్నారు.

**DOCUMENT LOST**

I NIKHIL JAIN S/o AMRUTH JAIN RESIDING AT D. NO.: 10-28-2/86, FLAT NO.: 803, FACOR LAYOUT, MVV & MK ROYAL GARDENS, RAMNAGAR, MAHARANIPETA VISAKHAPATNAM-02, LOST MARVEL STONE CRUSHERS LLP ORIGINAL REGISTERED SALE DEED DOCUMENT NO. 4417/2012 Dt. 26-09-2012 WHILE I WAS TRAVELING FROM RAMNAGAR TO VIP ROAD VISAKHAPATNAM. IF ANY FIND THIS DOCUMENT CONTACT ABOVE ADDRESS.

## ఘనంగా భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ యోగా దినోత్సవం



భీమునిపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమునిపట్నంలో వ్యాయామ విద్యావిభాగం ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. విష్ణుమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని విద్యార్థి దశలో క్రమశిక్షణయుత జీవనశైలిని అలవర్చుకోవడం వల్ల చదువులో రాణించడంతోపాటు మంచి ఆరోగ్యవంతులుగా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. సహదేవుడు, సీనియర్ అధ్యాపకులు జి. అనురాధ విమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ శ్రీమతి డి.మాధురి, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ డి. ప్రవీణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎస్. అప్పలనాయుడు, శ్రీను అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి గౌరీ శంకర్ తెలిపారు.

## సూర్య నాగ సన్యాసి రాజు కలిదిండి అనే నేను

### అసెంబ్లీలో చోడవరం ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం



చోడవరం, జూన్ 21, మేజర్‌న్యూస్: చోడవరం నియోజక వర్గ శాసనసభ్యులు కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజు శుక్రవారం అసెంబ్లీలో దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ బుచ్చియ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడవసారి 42 వేల ఓట్లకు పైగా మెజారిటీతో వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ పై అఖండ విజయం సాధించారు.

## గంటా శారద హెల్పింగ్ హేండ్స్

### ఆర్థిక సహాయంతో ట్రై సైకిల్ రిక్షా ఏర్పాటు



భీమునిపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్: భీమునిపట్నం మండలం, పాత మూలకుద్దు గ్రామ వాస్తవ్యులు కర్లపు అప్పలరమ్మ 40 స.లు వికలాంగుడు చాలా రోజులుగా ట్రై సైకిల్ రిక్షా లేక ఇబ్బంది పడుతు పోతిన సాయి కి తెలియజేయగ వెంటనే నిత్య సేవకులు వెంపాడ శ్రీనివాసరెడ్డి కి తెలియజేయగ వెంటనే గంటా శారద హెల్పింగ్ హేండ్స్ గంటా శారదమ్మ ఆర్థిక సహాయంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంపాడ శ్రీనివాస రెడ్డి, శంకర్ రెడ్డి, సాయి, రమేష్ రెడ్డి, రమణ పాల్గొన్నారు.

## యోగాతో మనస్సు, శరీరం ఆరోగ్యవంతం



పార్వతీపురం, జూన్ 21, మేజర్‌న్యూస్: యోగాతోనే మనసు, శరీరం ఆరోగ్యకరంగా ఉంటాయని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదరరావు అన్నారు. 10 వా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణలో యోగాడేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను తెలిపేందుకు 2015 నుండి ప్రతి సంవత్సరం జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనస్సు ప్రశాంతంగా ఆరోగ్యకరమైన శరీరం కలిగి ఉండాలంటే ప్రతీ ఒక్కరు రోజూ కనీసం గంటసేపైనా యోగా చేయాలని సూచించారు. నీరసం, ఒత్తిడి, వ్యాధుల నుంచి బయటపడటానికి రోజూ యోగాను చేయాలని ఆయన అన్నారు. జీవితంలో ఆందోళన, శరీరక ఒత్తిడిని జయించాలంటే యోగా ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. మనిషి మానసిక, శారీరక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జె.సౌమ్య జోస్ఫినె, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. శ్రీనివాసరావు, బార్ అధ్యక్షులు యోగా గురువు యం.వి. రాఘవేంద్ర. లాయర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల కమిటీ అధ్యక్షులుగా డెంకాడ ముత్యాలు



ఆనందపురం, జూన్ 21, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం వీఆర్ఏల అధ్యక్షునిగా మామిడిలోవకు చెందిన డెంకాడ ముత్యాలును అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొని బుధవారం నాడు మండల తాసిల్దార్ హేమంత్ కుమార్ కు పత్రాన్ని అందజేశారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా ఈది.రాము, కార్యదర్శి ఉప్పాడ చిన్నారావు, సలహాదారు బోని.అప్పలస్వామి, నూతన కార్యవరా న్ని నలుగురితో ఎన్నుకున్నారు. అధ్యక్షులకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకే పోలీస్ గ్రీవెన్స్ డే

### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, జూన్ 21, మేజర్‌న్యూస్: జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు, వినతులు స్వీకరించేందుకు ఈ పోలీసు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 15 మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకోగా, విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



మద్రిపాలెం, జూన్ 21, మేజర్‌న్యూస్: విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మహిళ గ్రీవెన్ సెల్ యోగ టీచర్ కె.చందన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డాక్టర్ జీవి ప్రదీప్ వర్మ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ఒత్తిడిని తగ్గించడంతో పాటు, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని అన్నారు. యాంత్రిక జీవన విధానంలో ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని, ఇటువంటి సమస్యలు దరి చేరకుండా ఉండాలంటే యోగా చేయడం ఒక్కటే మార్గమని అన్నారు. ఒకప్పుడు ఆధ్యాత్మిక కేంద్రాల్లో మాత్రమే యోగా చేసే వాళ్లని ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా యోగ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.హెచ్ వీరు నాయుడు, డాక్టర్ కే. దయానా వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కైట్స్ కాలేజీ విద్యార్థులుకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



అచ్చుతాపురం, జూన్ 21, మేజర్‌న్యూస్: కైట్స్ విద్యార్థులు కు మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు గురించి కైట్స్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పి ఉమామహేశ్వరరావు గారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ పట్ల అవగాహన ఉండాలి వాటికి దూరంగా ఉండాలి డ్రగ్స్ ,కొకైన్ తీసుకోవడం వలన విద్యార్థులు జీవితాలు నాశనం అవుతున్నాయి ఒక్కసారి మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన తర్వాత జీవన శైలి మారిపోయి, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను మర్చిపోతారని వివరించారు. సాధారణంగా సిగరెట్‌తో కలిపి తీసుకునే కొకైన్, గంజాయిలాంటివి తీసుకోగానే ఉద్రేకానికి లోనవుతారు. ఆగకుండా నవ్వడం, ఆనందపు అంచుల్లో ఉన్నట్లు ఊహించుకుంటూ ఉంటారని కూల్ డ్రింక్‌లో కలిపి తీసుకునే టాబ్లెట్లు కూడా ఆడ్రెనలిన్‌ను ఉత్తేజపరుస్తాయి.అలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉంటూ కెరియర్ పట్ల శ్రద్ధ వహిస్తూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలియజేసారు ఎలమంచిలి మరియు వారి సిబ్బంది మరియు కైట్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి డైరెక్టర్స్ అడిగర్ల శంకరరావు ,విల్లూరి ప్రసాద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

## ఏడోసారి ఎమ్మెల్యేగా అయ్యన్న ప్రమాణ స్వీకారం



నర్సీపట్నం అర్బన్, జూన్ 21, మేజర్‌న్యూస్: నర్సీపట్నం ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు శాసన సభ్యుడుగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లో ప్రమాణ స్వీకారం చేశారు. నర్సీపట్నం శాసనసభ్యునిగా 24 వేల పైబడి మెజార్టీతో వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమా శంకర్ గణేష్ పై విజయం సాధించారు. అసెంబ్లీలో సీనియర్ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడుగా అయ్యన్నపాత్రుడు ముందు వరుసలో ఉన్నారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ తరఫున పోటీ చేసి ఏడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 నుండి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తూ ప్రజానాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల క్యాబినెట్ లో అయ్యన్న పాత్రుడుకు మంత్రి పదవి వస్తుందని నర్సీపట్నం

### అయ్యన్నపాత్రుడు తరపున స్పీకర్‌గా నామినేషన్ దాఖలు చేసిన కూటమినేతలు

నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలు నిరుత్సాహపడ్డారు . సీనియర్ శాసనసభ్యుడు కావడం గతంలో మంత్రి పదవులు చేపట్టిన అనుభవం ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి స్పీకర్ పదవి ఇచ్చి సత్కరించాలని పార్టీ భావించింది గత వైసిపి ప్రభుత్వం అయ్యన్నపాత్రుడను ఎన్నో ఇబ్బందులు పెట్టినప్పటికీ కేసుల్లో ఇరికించినప్పటికీ భయపడకుండా పార్టీ కోసం పనిచేసిన ఏకైక వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడు నామినేషన్ తెలుగుదేశం పార్టీ తరపున నర్సీపట్నం నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడు శాసనసభ స్పీకర్‌గా నామినేషన్ దాఖలు చేశారు. అయ్యన్నపాత్రుడు తరపున నామినేషన్ ను కూటమి నేతలు సమర్పించారు. అయ్యన్న తరుపున నామినేషన్ సమర్పించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ మంత్రులు నారా లోకేష్ పయ్యావుల కేశవ్ అచ్చెన్నాయుడు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.షర్మిలతో విజయనగరం జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు



విజయనగరం కలెక్టరేట్, జూన్ 21, మేజర్‌న్యూస్: విజయవాడ ఆంధ్ర రత్న భవన్ పిసిసి ఆఫీసులో అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఏ.ఐ.సి.సి. అబ్జర్వర్ మాయప్పన్ సమక్షంలో విజయనగరం జిల్లా నియోజకవర్గాల రివ్యూ మీటింగ్ యందు వాడి వేడి చర్చలు జరిగాయి రాష్ట్రంలో గాని జిల్లాలో గాని కడకు నియోజకవర్గంలో గాని అర్థం పర్థం లేని వ్యక్తులకు అధికారాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించారని మునుపటి శైలజనాథ్ ఆధ్వర్యంలో కరుడుగట్టిన కరోనా లో ఎడతెరిపి లేనటువంటి సేవలు చేయించి వారు నిరంతరం చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు తప్ప ఇతర ఏ పార్టీ సేవలు చేయలేదని నిరూపించుకున్న ఏకైక వ్యక్తి డాక్టర్ సాకే శైలజనాథ్ . ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని, వైఎస్ షర్మిల రెడ్డి ఆధీనంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవ్వాలంటే ఇప్పుడున్న మొత్తం క్యాడర్లన్నీ తొలగించి నూతన వర్గాన్ని నిలబెట్టాలని అధ్యక్షురాలుగా మీ రాడిన ప్రతి మాటని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని అట్లాంటి దమ్మున్న నాయకులు ముందుకు రావాలని అట్లాంటి వ్యక్తులకు అవకా శం ఇవ్వాలని జమ్ము కోరారు,జమ్ము ఆదినారాయణ తో పాటు విజయనగరం జిల్లా కాంగ్రెస్ ఎం.ఎల్.ఏఅభ్యర్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



గాజువాక, జూన్ 21, మేజర్‌న్యూస్: ఉక్కునగరం సెక్టర్ 11 లో ఉన్న శ్రిష్టి వరల్డ్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమతుల్యత కోసం యోగా అనే అంశంపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ఉపాధ్యాయులు, విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు యోగా ఆసనాలు , సూర్య నమస్కారాల ప్రదర్శనతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అభ్యసించడం ప్రోత్సహించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంకితభావాన్ని ప్రదర్శించారు. యోగ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల డైరెక్టర్ పి .సుశీలా రాణి మాట్లాడుతూ సమతుల్య జీవితాన్ని పెంపొందించడంలో యోగా పాత్ర ఉంటుందనీ, ముఖ్యంగా మహిళలు వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించడానికి శక్తివంతం చేయడంలో యోగా ఉపయోగపడుతుందని ఉన్నారు.పాఠశాల ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపల్ డి.కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశ నుండే ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యం కోసం రోజువారీ దినచర్యలలో యోగాను ఏకీకృతం చేయడం మంచి లక్షణం అని అన్నారు.పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మేఘన కంభం మాట్లాడుతూ, స్వీయ-అవగాహన, విశ్వాసం, స్థితిస్థాపకతను పెంపొందించడం ద్వారా వ్యక్తులను శక్తివంతం చేయడంలో యోగా యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు. యోగాలో ఉన్న అనేక ప్రయోజనాలను వినియోగించుకోవడానికి క్రమం తప్పకుండా యోగా సాధన కొనసాగించాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి సి కెడిట్స్ ఆర్మీ, నేవీ, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఓ లు వి.లత, పి.నాగభూషణం, పి.రామ్మోహన్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలస జూట్ కార్మికులకు పి.ఎఫ్. లు ఎప్పుడు చెల్లిస్తారు?

తగరపువలస, జూన్ 21, మేజర్‌న్యూస్: చిట్టి వలస జ్యూట్ మిల్ కార్మికుల పి. ఎఫ్. బకాయిలు యాజమాన్యం చెల్లించటం లేదు, పి. ఎఫ్. ఆఫీసువారు సి. జె. ఎమ్. యాజమాన్యం వారిని ఆడిట్స్ ను అడిగిన తర్వాత పి. ఎఫ్. ఆఫీస్ కు ఆడిట్స్ ఇవ్వడం జరిగింది. కార్మికుల పి. ఎఫ్. సమస్య గురించి పి. ఎఫ్. ప్రెసిడెంట్ గా ఉన్న లలిత్ మోహన్ కుమార్ కార్మికుల పి. ఎఫ్. సమస్యలపై స్పందించకపోవడం చాలా బాధాకరంగా ఉంది. చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం పి. ఎఫ్. ప్రెసిడెంట్ గా లలిత మోహన్ ఆడిట్ ఇచ్చిన తర్వాత ఏం చేస్తున్నారు, నిద్రపోతున్నారా! సుమారు 2 సంవత్సరాల నుండి పి. ఎఫ్. సమస్యలపై ఎటువంటి స్పందన లేకపోవడం మర్యాద కాదు, లలిత మోహన్ పి. ఎఫ్. ప్రెసిడెంట్ గా మద్రిపాలెం పి. ఎఫ్. ఆఫీసుకు వెళ్లి కార్మికుల పి. ఎఫ్. పెండింగ్ బకాయిలు యాజమాన్యం వారు వెంటనే స్పందించి కార్మికల పి. ఎఫ్. పెండింగ్ బకాయిలపై పరిష్కరించక పోతే ఆందోళన చేయక తప్పదని లలిత మోహన్ ని హెచ్చరిస్తున్నామని చిట్టివలస జూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రెసిడెంట్ జె. వి. కైలాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎమ్. ఆదినారాయణ,సీనియర్ నాయకులు గుండెల అప్పారావు తదితర నాయకులు అన్నారు.

## ఎన్‌టిపిసి సింహాద్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



పరవాడ, జూన్ 21, మేజర్‌న్యూస్: సింహాద్రిలోని ఎన్ టి పి సి లో గల సంయుక్త హాల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు వివిధ ఆసనాల ద్వారా పాల్గొనే వారికి మార్గనిర్దేశం చేసి, మానవ జీవితంలో యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేశారు. యోగా యొక్క ప్రయోజనాల గురించి మరింత ప్రేరణ మరియు అవగాహన పెంచడానికి, ఎన్టిపీసీ సింహాద్రి సిఎస్ఆర్ కార్యకలాపాల నుండి ప్రయోజనం పొందుతున్న పరవాడ మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొనేవారికి అధునాతన యోగా సెషన్‌లను ప్రదర్శించారు. అదనంగా హృదయపూర్వక ధ్యానం' అనే అంశంపై సెషన్ నిర్వహించబడింది. ఈ సంవత్సరం ప్రత్యేకంగా యోగా డే థీమ్ యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ .ఈ కార్యక్రమంలో సిపిజి అధికారి ఆర్ ఆర్ పరిదా , అధికారులు కాంబ్లే , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, పిల్లలు, దీపాంజలి నగర్ వాసులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యోగాతో ఆరోగ్యం..



పాయకరావుపేట, జూన్ 21, మేజర్‌న్యూస్: యోగాతో ఆరోగ్యంగా ఉండవచ్చని స్థానిక కనోస ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ సంతాన అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. యోగా యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఫిలో, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను, సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓక్రీడ్జ్ విద్యార్థుల ప్రతిభ

భీమునిపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలోని ఓక్రీడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు కేం బ్రిడ్జ్ ప్రైమరీ, లోయర్ సెకండరీ చెక్ పాయింట్ -2024 పరీక్షల్లో అద్భుత ప్రతిభ చూపారు. ఈ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్ పరీక్షలు రాశారు. ప్రతి విభాగంలో ఓక్రీడ్జ్ విద్యార్థులు అంతర్జాతీయ సగటు కంటే మెరుగు ప్రదర్శించారు. వీరేంద్ర రాఘవ్ లోయర్ సెకండరీ చెక్ పాయింట్‌లో ప్రథమ స్థానం, సైన్స్ లో సంపూర్ణ మార్కులు సాధించారు. సాగి హరి పూజిత లోయర్ సెకండరీ పాయింట్ లో ద్వితీయ స్థానం, సైన్సులో సంపూర్ణ మార్కులు, సిద్ధార్థ రాజ్ ముదునూరు సైన్స్, లెక్కల్లో సంపూర్ణ మార్కులు, శాన్వి జైన్ ఇంగ్లీష్ లో సంపూర్ణ మార్కులు, సార్విక్ సర్వనస్ ప్రైమరీ చెక్ పాయింట్ లో ప్రథమ స్థానం, ఇంగ్లీష్ లెక్కల్లో సంపూర్ణ మార్కులు, సాయి ఆశిష్ ప్రైమరీ చెక్ పాయింట్ లో ద్వితీయ స్థానం సాధించారు. వీరందరినీ ప్రిన్సిపాల్ పైలా బామిడిపాటి అభినందించారు.

## ఎమ్మెల్యే కెఎస్‌ఎన్‌ఎస్‌ఎన్ రాజుకు అభినందనలు



చోడవరం, జూన్ 21, మేజర్‌న్యూస్: చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేసిన కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, జడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, గేదెల సత్యనారాయణ, దొడ్డి కిషోర్, వేగి శ్రీనివాసరావు, వేగి ముత్యాల నాయుడు, పీల వెంకట గణేష్, శిలపరశెట్టి రామకృష్ణ శ్రీనివాస్ ( బుచ్చిబాబు ట్రైల్స్)సర్పంచులు బొడ్డేడ రాము నాయుడు, పొలిమేర బాలాజీ, దాసరి అప్పలనాయుడు, ఎంపీటీసీ ఎలమంచిలి రమేష్, పల్లా అర్జున్, గూనూరు సోము నాయుడు, చిరంజీవి, రొంగలి రమణ, ముదుసు గోవింద, కేదారిశెట్టి గుప్తా, జెట్టి మాణిక్యం శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ స్థాయిలో నీటి నాణ్యతా పరీక్షలు

పార్వతీపురం, జూన్ 21, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయిలో నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గత పది రోజులుగా టెస్ట్ కిట్ ద్వారా నీటి నాణ్యతా పరీక్షలు జరపడం జరుగుతోందని. 15 మండలాల పరిధిలో 451 గ్రామ పంచాయతిలలో 857 గ్రామాలలో ఫీల్డ్ టెస్ట్ కిట్ లు, రీఫిల్ ప్యాక్ లు ఫిబ్రవరి -2024 నెలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు శిక్షణ ఇచ్చి పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. కిట్లకు 2026 ఫిబ్రవరి వరకు నాణ్యతా పరీక్షల గడువు ఉందని ఆయన అన్నారు. పార్వతీపురం సబ్ డివిజన్ లో పార్వతీపురం, బలిజిపేట, గరుగుబిల్లి, సీతానగరం మండలాలలో 114 గ్రామ పంచాయతిలలో 152 గ్రామాకు 152 ఫీల్డ్ టెస్ట్ కిట్ -43 లు, రీఫిల్ ప్యాక్ -114., కురుపాం సబ్ డివిజన్ లో కురుపాం, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం , జియ్యమ్మవలస మండలాలలో 112 గ్రామ పంచాయతిలలో గల 352 గ్రామాలకు 352 ఫీల్డ్ టెస్ట్ కిట్-251 లు, రీఫిల్ ప్యాక్-113., సాలూరు సబ్ డివిజన్ లో సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాలలో 79 గ్రామ పంచాయతిలలో 181 గ్రామాలకు181 ఫీల్డ్ టెస్ట్ కిట్-107, రీఫిల్ ప్యాక్-79., పాలకొండ సబ్ డివిజన్ లో పాలకొండ, సీతంపేట , భామిని , వీరఘట్టం మండలాలలో 146 గ్రామ పంచాయతిలలో 212 గ్రామాలకు 181 ఫీల్డ్ టెస్ట్ కిట్-46, రీఫిల్ ప్యాక్-166 ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన వివరణ ఇచ్చారు.

## ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వారి కోర్టులో యోగ డే



భీమునిపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్: ప్రపంచ యోగా డే సందర్భంగా భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ప్రదేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అయిన నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 1వ ఎ. డి. ఎమ్.మహిళా జడ్జి సౌజన్య మేడమ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్వతీశం, ప్రధాన కార్యదర్శి.కె. ఎస్. ఎమ్. సుధాకర్, కోశాధికారి ఎం సునీల్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియ యోగాశ్రమం నుంచి వచ్చిన ఇన్స్ట్రక్టర్స్ ప్రసాద్, గణేష్, శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా చేయించారు. వీరిద్దరినీ ఇద్దరు జడ్జెస్ న్యాయవాదులు సన్మానించారు.

## వీడిఎల్ఎస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



గాజువాక, జూన్ 21, మేజర్‌న్యూస్: మేజర్ న్యూస్ విశాఖ జిల్లా లారీ సప్లయర్స్ అసోసియేషన్ ( వీడిఎల్ఎస్ఎ)నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. వీ డీ ఎల్ ఎస్ ఏ అధ్యక్షులుగా సింగంశెట్టి వెంకటేశ్వరరావు ( లక్కీ ట్రాన్స్ పోర్ట్), కార్యదర్శిగా వి. వెంకటేశ్వరరావు ( విశాఖ లారీ ట్రాన్స్ పోర్ట్),కోశాధికారి ఎన్. వి. బాబు, ఎన్నికయ్యారు. గురువారం గంగవరం పోర్ట్ రోడ్ లో ఉన్న వీడిఎల్ ఎస్ఏ భవనంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ లారీ ఓనర్లు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అగనంపూడి టోల్గేట్ సమస్యను నెలరోజులు పరిష్కరించబడుతుందని దానివలన లారీ ఓనర్లకు లాభదాయకంగా ఉంటుందన్నారు. విశాఖ జిల్లా లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను నూతన కమిటీకి దృష్టికి తీసుకొని రావాలని సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను విశాఖ జిల్లా నలుమూలలో ఉన్న లారీ ఓనర్లు, పలువురు అసోసియేషన్ నాయకులు ఘనంగా సన్మానించి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు శారదా మూర్తి, కే. శ్రీనివాసు రావు, జాయింట్ కార్యదర్శి హెచ్. వి .ఆర్ మూర్తి, విశాఖ జిల్లా లారీ సప్లై అసోసియేషన్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో యోగాడే



మెలియాపుట్టి, జూన్ 21, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో బ్రహ్మకుమారీస్ వారి అధ్వర్యంలో ప్రపంచయోగ దినోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీస్ మాట్లాడుతూ. యాంత్రిక జీవనంలో యోగ చాలా అవసరమని, ఆసనాలు ప్రతి దినం వేయడం వలన ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని సమావేశంలో తెలిపారు. అనంతరం యువతులచే కొన్ని యోగాసానాలు చేయించారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఐఐఐటిలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా వేడుకలు

### రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఐఐఐటి ప్రొఫెసర్ డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధనబాలాజీ



శ్రీకాకుళం, జూన్ 21, మేజర్‌న్యూస్: శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఐఐఐటి డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీ అధ్యక్షతన యోగా వేడుకలుఘనంగా జరిగింది. ఈ వేడుకలు యోగా గురువు డాక్టర్ ఈశ్వరరావు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి అని చెప్పారు. యోగా వల్ల మానసిక ఒత్తిడితగ్గి, శారీరక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి , మానసిక ప్రశాంతత లభిస్తుందని డైరెక్టర్ ఆచార్యబాలాజీఅన్నారు. యోగా విభాగపతి ఈశ్వరరావు , యోగా అధ్యాపకురాలు అర్చన, యోగా అధ్యాపకులు రఘురామ్ మాట్లాడుతూ యోగా మన జీవితం లో ఒక భాగం కావాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి సుధాకర్ బాబు, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ కోర్లమోహన్ కృష్ణ చౌదరి, డాక్టర్ అరుణ బాలాజీ, ఫైనాన్స్ ఆఫీసర్ సల్లా ఆసిరినాయుడు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్. డా.ముకుందరావు, డాక్టర్ సింహాచలం, డాక్టర్ శ్రీనివాసరావు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వము చేసి కక్షిదారుల కేసులను త్వరిత గతిన పూర్తి చేద్దాం



శ్రీకాకుళం, జూన్ 21, మేజర్‌న్యూస్: జిల్లా బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులతో మధ్యవర్తిత్వము తో ప్రజలకు జరిగే మెలు గురించి వివరించారు

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం మరియు సంధి ప్రాజెక్ట్ కమిటీ 18-06-2024 నుండి 22-06- వరకు మధ్యవర్తిత్వ భావన సాంకేతికతలపై 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమంలో భాగంగా న్యాయవాదులతో శిక్షణ నిర్వహిచడం జరిగినది. కక్షిదారులతో ఏ విదంగా నడుచుకోవాలి వారి యొక్క ప్రతివాదనలు కు న్యాయవాదులు ఏ విధంగా ప్రతి స్పందించాలి మధ్యవర్తిత్వ మెలుకువలు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ ప్రెసిడెంట్, తిలారి ఈశ్వర రావు, కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఆర్ సన్యాసినాయుడు జి శషీదేవి గారు, సీనియర్ ట్రైనర్, తమిళనాడు, సుదర్శన సుందర్, సీనియర్ ట్రైనర్, తమిళనాడు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ దొంగలున్నారు జాగ్రత్త

### ప్రయాణికుల వలె బస్సు ఎక్కేటప్పుడే చోరీ



నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్: నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చరవాణిల దొంగతనం ఇద్దరు యువకులు చాకచక్యంగా నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల మాదిరి బ్యాగ్ లేసుకొని బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తూ చాకచక్యంగా ప్రయాణికుల జేబులోని చరవాణి దొంగలించి తనతో పాటు వచ్చిన వేరే యువకునికి అందజేస్తారు. ప్రయాణికులు తమ సెల్ ఫోన్ పోయింది అని గుర్తించిన సమయంలో ప్రయాణికులతో పాటు సెల్ఫోన్ వెతికేందుకు ప్రయత్నిస్తున్నట్టు నటిస్తారు. ప్రతిరోజు ఇలాంటి సంఘటన జరుగుతూనే ఉంది. స్థానికులు గుర్తించి వీరిని పట్టుకునేందుకు ప్రయత్నించగా తప్పించుకుని పారిపోయినట్లు తెలిసింది. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రతిరోజు సుమారు 5 నుండి 10 చరవాణిల దొంగతనం గత కొద్దిరోజులుగా కొనసాగుతోంది.వేరే ప్రాంతం నుంచి వచ్చిన యువకులు ఈ సంఘటనకు పాల్పడుతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పోలీసులు నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి దొంగల బారి నుండి రక్షించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంత్రి శ్రీనివాస్‌ను కలిసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు



విజయనగరం కలెక్టరేట్, జూన్ 21, మేజర్‌న్యూస్: రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమ లసెర్ప్ విదేశీ వ్యవ హారాల మంత్రి కొండపల్లి శ్రీని వాస్ ను శుక్రవారం బీసీ సంక్షేమ సం ఘం విజయనగరం జిల్లా అధ్యక్షు డు కెల్ల శ్రీనివాసరావు మర్యాద పూర్వ కంగా కలిశారు. అసెంబ్లీ హాలు లో కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణ స్వీకా రం అయిన తర్వాత కలిశారు. అంత కు ముందు చాంబర్ ప్రారం భోత్స వంలో కెల్ల శ్రీనివాసరావు పాల్గొ ని మంత్రి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాలల్లో ఘనంగా యోగా దినోత్సవం



వంగర, జూన్ 21, మేజర్‌న్యూస్: వంగర మండలంలో వంగర జిల్లా పరిషత్, మాస్టర్ మైండ్స్ హై స్కూల్, ఎం.సీతారాంపురం హై స్కూల్లోయోగా దే ను ఘనంగా నిర్వ హించారు.విద్యార్థులుయోగా సనాలు చేశారు. వివిధ రకాలైన్ ఆసనాలు ప్రాణాయామంతది తర ఆసనాలు చేపట్టారు.అనంతరం యోగా ఆసనాల ప్రయోజనాలను హెచ్. ఎం లు ఈశ్వర రావు, రమణమ్మ, తదితరులు వివరించారు. యోగా ఆసనాలు లేదా భంగిమలను అభ్యసించడం వ్యక్తి యొక్క మనస్సు, శరీరం మరియు ఆత్మను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది శాంతియుతమైన శరీరం, మనస్సును సాధించడానికి శారీరక మానసికక్రమశిక్షణలను కలిపిస్తుందిబీ ఇది ఒత్తిడి, ఆందోళననునిర్వహించడంలో సహాయపడుతుంది. శారీరకంగా మనల్ని రిలాక్స్‌గా ఉంచుతుంది. యోగా వశ్యత, కండరాల బలం మరియు శరీర టోన్‌ను పెంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది శ్వాసక్రియ, శక్తిని మరియు శక్తిని మెరుగుపరుస్తుంది. ఆసనాలను అభ్యసించడం అనేది కేవలం సాగదీయడం లాగా అనిపించవచ్చు, కానీ మీరు అనుభూతి చెందడం, కనిపించే తీరు మరియు కదలికల నుండి మీ శరీరానికి ఇది చాలా ఎక్కువ చేయగలదు. క్రింద, మేము మీ మనస్సు మరియు శరీరాన్ని ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉంచడంలో సహాయపడే యోగా ఆసనాలు లేదా భంగిమల యొక్క సమగ్ర జాబితాను సంకలనం చేయాలి. ఈ ఆసనం భౌతిక పరిమాణం యొక్క క్షితిజాలకు మించినది మరియు ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఎదురుగా ఉన్న తొడల లోపల కాళ్లను ఉంచి కూర్చోండి. వెన్నెముకను నిలువుగా నిటారుగా ఉంచండి. చేతులను మోకాళ్లపై ఉంచి మెల్లగా ఊపిరి పీల్చుకోవాలి.

# రాబిన్ హుడ్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

### - మిగిలిన ఆహారాన్ని వృధా చెయ్యకండి

### - రాబిన్ హుడ్ ఆర్మీ జీరో ఫండ్ సంస్థ ప్రతినిధి మాడుగుల.రేణుక



విశాఖపట్టణం, జూన్ 21, మేజర్‌న్యూస్: మిగిలిన ఆహారాన్ని వృధా కానివ్వకం డని మాడుగుల. ంణుక శు క్రవారం అన్నారు. విశాఖప ట్టణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ మధ్యన పలు వేడుకలలో అందరినీ ఆకర్షించాలనే ఉద్దేశ్యంతో రక రకాల పదార్థాలను ఎక్కువ మొత్తం లో చేస్తూ ఆహారాన్ని బయట పారవేయడం మనసుని బాధపెడుతుందని, దయచేసి అవసరానికి తగ్గ ఆహారాన్ని మాత్రమే అందించాలని విశాఖపట్టణానికి చెందిన రాబిన్ హుడ్ ఆర్మీ జీరో ఫండ్ సంస్థ ప్రతినిధి మాడుగుల.రేణుక అన్నారు. పరవాడ ఎంపిటిసికి చెందిన ఎం.మహేష్, అను లు అల్లిపురం స్టేషన్ రోడ్, జివి.ఎంసీ బీమ్ నగర్ షెల్టర్ లో నిరుపేదలకు సుమారు 100 మందికి అన్న వితరణ చేపట్టారని, అలాగే కంచరపాలెం మెట్టు స్లం ఏరియా లో నివసిస్తున్న పేదలకు సుమారు 150 ఆహార పొట్లాలను అందించారని తెలిపారు. అనంతరం ఎవరైనా వేడుకలకు వృధా చేసే డబ్బు కన్నా, పది మందికి పట్టెడన్నం పెట్టడం ఉత్తమమని అన్నారు. ఎవరు ఎవరికైన సహాయం గాని, లేదా వేడుకలకు ఖర్చుపెట్టే డబ్బుతో, నిరుపేదలకు ఆహారాన్ని అందించాలనుకునే వారు మా సంస్థను సంప్రదించాలని, మా ఆర్మీ సమస్త జీరో పండ్ సంస్థని మరొక్కసారి తెలియజేస్తు మీకు సహాయం చెయ్యటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయం చేయాలను కునే వారు మా చరవాణి ని 9491815322 సంప్రదించాలన్నారు. ఈ రోజు పేదలకు సాయం చెయ్యాలనే తపనతో మహేష్, అను లు పేదలకు అన్నవితరణ చెయ్యటం హర్షణీయమని అందకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాబిన్ హుడ్ ఆర్మీ జీరో ఫండ్ సంస్థ ప్రతినిధులు హరి, ప్రసన్న, రవి కాంత్, రవి సత్యానంద్, ముకేశ్, ప్రసాద్, సంజీవ కుమార్, ఇమ్రాన్, ప్రద్యుమ , దాతలు మహేష్, అను, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




శ్రీకాకుళం, జూన్ 21, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్లో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు హాజరు అవ్వగా ముఖ్యఅతిథిగా యోగా మాస్టర్ కొల్లి వెంకటరావు స్టేట్ యోగా ట్రైనర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. వి వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి. జి. వి సుబ్రహ్మణ్యం మరియు ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. నాగభూషణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా అనేది ఒక జీవన విధానం ఇది ప్రతి ఒక్కరి జీవితంలో అలవర్చుకోవాలని అంతేగాక యోగా ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని యోగా అనే ప్రక్రియ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మంచి మార్పు తెస్తుందని ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా యోగ మంచి ప్రాముఖ్యతను సంతరించుకుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కొల్లి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు యోగాబ్యాసం చేయడం వల్ల మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని మరియు ఆరోగ్య పెంచుకోవచ్చని తెలిపారు ఈయన విద్యార్థులకు వివిధ యోగాసనాలు చేయించారు ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవము



విశాఖపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రజలలో ఎంతో ప్రాముఖ్యత ఉందని, యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ కరుణాకర్ పాడి అన్నారు. ఈ సందర్భంగా యోగా అనేక శారీరక మరియు మానసిక ప్రయోజనాలను కలిగి ఉందని, ఇది భారతదేశంలో ప్రారంభమైన పాత పద్ధతనీ, ఈ యోగాభ్యాసంలో శ్వాస, భంగిమలు మరియు ధ్యానం లేదా ధ్యాన యోగం వంటి మానసిక వ్యాయామాలు వంటి అనేక శారీరక వ్యాయామాలు ఉంటాయి అన్నారు. ఇది జీవితంలో సమతుల్యతను తెస్తుందని దానివల్ల ఒకరు ఆధ్యాత్మికంగా ఎదగి మరియు శరీరాన్ని కొత్తగా పునరుజ్జీవింపజేస్తుందన్నారు. ఒత్తిడి, ఆందోళన, నిరాశ, భయం మరియు అనేక ఇతర ఆరోగ్య రుగ్మతలను తగ్గించడంలో యోగా సహాయపడుతుందనీ తెలిపారు. మనిషిగా, మన శరీరం మరియు మనస్సు ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉండటమే మన ప్రాథమిక లక్ష్యం. మానసికంగా మరియు శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు మానసికంగా చాలా బలంగా ఉంటారని మరియు వారికి బలమైన సంకల్ప శక్తి కూడా ఉంటుంది అని అన్నారు. వారు సానుకూలంగా ఉండి మరియు వారి చుట్టూ సానుకూలతను వ్యాప్తి చేస్తారని. జీవితంలో కూడా క్లారిటీ వస్తుందని ఆయన అన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ముఖ్య దేశమని తెలిపారు. యోగా శారీరక ఆరోగ్యానికి మేలు చేస్తుందనీ, అదే సమయంలో మానసిక ప్రయోజనాలను కూడా అందిస్తుందని, మనస్సులో ఒత్తిడి లేకుండా చేస్తుందని రోజంతా చురుకుగా ఉండి, అనంతరం యోగాను వెలకట్టలేని అమూల్యమైన పురాతన భారతీయ సంప్రదాయంగా పేర్కొన్నారు. ఇది శరీరం, మనసును ఒక్కటిగా చేసి ఆలోచనలను, చర్యలను నియంత్రిస్తుందని, వ్యక్తిలో నిగ్రహాన్ని పెంచి మనిషి, ప్రకృతి మధ్య సామరస్యాన్ని పెంపొందిస్తుందన్నారు. ఆరోగ్యం, శ్రేయస్సుకు సంపూర్ణ విధానం యోగా అని, ఇది కేవలం ఓ వ్యాయామం మాత్రమే కాదనీ, యోగా వ్యక్తిలోని ఐక్యతాభావాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు. యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలు లభించడంతో పాటు, ఊబకాయాన్ని అరికట్టడంలో యోగా అద్భుతంగా పనికొస్తుందని, గుండె జబ్బులు, కాలేయ సమస్యల నియంత్రణ కూడా యోగాతో సాధ్యమేనని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి అని అన్నారు. డయాబెటిస్‌తో బాధపడేవారు రోజూ యోగా చేయడం ద్వారా రక్తంలో చక్కెరస్థాయిలను అదుపులో పెట్టుకోవచ్చని, యోగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా శిల్పా, సర్టిఫైడ్ ట్రైనర్ అద్వర్యములో కన్సల్టెంట్స్ మరియు హాస్పిటల్ సిబ్బంది కి యోగాసనాలు నిర్వహించారు.

# విద్యార్థులు బాగా చదువుకోవాలి

### : సర్పంచ్ కొములు



దుంబ్రిగుడ, జూన్ 21, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని పంచాయితీ సర్పంచ్ పి కొములు చెప్పారు. మండలంలోని కొర్రాయి పంచాయతీ పరిధిలో గల చిన్న అంజోడ గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను యూనిఫామ్ బట్టలను ఆ పంచాయతీ సర్పంచ్ పి కొములు శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు ,నోటు పుస్తకాలు, యూనిఫారం బట్టలు, బ్యాగులు, బూట్లుతో పాటు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. వీటిని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం గ్రామస్తుడు పూజారి పూరషోత్తం,స్కూల్ చైర్మన్ బి సహదేవ్, పి అలెక్,వి మోహనదాస్, గ్రామ పెద్దలు , పాఠశాల ఉపాధ్యాయులు పి ఉషేన్, ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 117రద్దు చేయాలి

### యూటీఎఫ్ నరసన్నపేట



నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్: ప్రాథమిక పాఠశాల సర్వనాశనం చేసిన గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ప్రతి ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతులు ఉండేలా చేయాలని, ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేటట్లు చేయాలని, ఖాళీగా ఉన్న 25వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రాథమిక విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. నరసన్నపేట భవిత కేంద్రంలో నరసన్నపేట మండల శాఖ అధ్యక్షుడు టి సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె వైకుంఠ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ దమయంతి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టీ సుధీర్, కె. ఆదినారాయణ, ఏఆర్ఆర్ భూషణ్ రావు పి కృష్ణారావు, మన్మధరావు,బి శ్యాము, ఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

## కోమార్తి ప్రాథమిక పాఠశాల తనిఖీ



నరసన్నపేట, జూన్ 21, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి యు. శాంతారావు కొమార్తి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు వలు సూచనలు చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులలో విద్యాసక్తిని కలిగించే విషయాలను ఉపాధ్యాయులు బోధించాలని, ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థులు బడికి వచ్చేటట్లు చూడాలని, ఆసక్తి కలిగించే విషయాలతో పాటు విజ్ఞాన అందిస్తూ బోధన మెరుగుపరుచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## సాధారణ ఎన్నికలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు




బొబ్బిలి, జూన్ 21, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలు-2024 ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బొబ్బిలి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో సాయిశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి సూర్య రెసిడెన్షియల్ లో ఎన్నికల విధులలో పాల్గొన్న అధికారులు, సెక్టార్ అధికారులు, ఎం సి సి, అకౌంట్ అధికారులు మరియు అన్ని మండలాల తహశీల్దార్ లు మరియు సిబ్బంది, మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు అందరితో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆర్డీవో సాయిశ్రీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరూ ఈ విజయవంతం గా నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారులు, పలువురు తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాది కేజీబీవిలో ఘనంగా యోగా దినోత్సవం



బుచ్చయ్యపేట, జూన్ 21, మేజర్‌న్యూస్: మండలంలో వడ్డాది కే.జీ.బీ.వీ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ కే అన్నపూర్ణ ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ కే అన్నపూర్ణ మాట్లాడుతూ యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశ నుంచే యోగా సాధన చేయడం వలన భవిష్యత్తులో అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు అందరూ పాల్గొని యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయుల వారి తాలిక భావాన్ని విద్యార్థులకు వివరించారు.

## విక్టరీలో ఘనంగా యోగా దినోత్సవం



పాతపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్: స్థానిక విక్టరీ పాఠశాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ యోగా గురుదేవులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ శ్రీ శ్రీ రవి శంకర్ గారి శిష్యులు శ్రీ బచ్చు డిల్లేశ్వర్ రావు గారు యోగా అంటే ఏమిటి,దానివలన నిత్య ఉపయోగం ఏమిటి,దానిని మన జీవితం లో ఎలా భాగస్వామ్యం చేసుకోవాలి అనేది వివరణాత్మకంగా చెప్పారు. విద్యార్థులు నిత్యం ఓ గంట సూర్య నమస్కారాలు, ప్రాణా యామం చేస్తే జ్ఞాపక శక్తి పెరిగి మంచి శరీర సౌష్టవం పొందుతారని తెలియజేసారు. ఈ సందర్భంగా గురుజీని పుష్పగుచ్ఛం తో స్కూల్ సెక్రటరీ శ్రీ అప్పారావు గారు సత్కరించారు. ఇందులో ప్రిన్సిపాల్ శంకరనారాయణ,కరస్పాండెంట్ తారకేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



**నర్సీపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్ :** బాల కార్మిక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, బడి బయట ఉండే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంశెట్టి పాపారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని చెట్టుపల్లిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా క్షేత్రస్థాయిలో నిర్మూలించాలని, ప్రైవేటు సంస్థలు, ఇటుక బట్టీలు, హోటళ్లు, దుకాణాలలో, ఇండ్లలో బాలల చేత వెట్టిచాకిరీ చేయిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పసి పిల్లలతో బిక్షాటన అరికట్టి, వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత చేపట్టాలన్నారు. ట్రేడ్ యూనియన్ నాయకులు మోపాడ సత్య ప్రకాష్ మాట్లాడుతూ, బాల కార్మిక నిర్మూలన చట్టం తూతూ మంత్రంగా కాక అధికారులు కఠినంగా అమలు చేయాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘ నాయకులు పసుపులేటి అప్పలనాయుడు, కాపు సంఘం నాయకులు ఇన్నం రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువతకు రానున్న మంచి రోజులు

### -కిల్తంపాలెం జిందాల్ భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు కసరత్తు -ఈ పరిశ్రమలు వస్తే 45 వేల మందికి ఉపాధి -700 ఎకరాల్లో రానున్న పది పరిశ్రమలు



**శృంగవరపుకోట జిల్లా, జూన్ 21, మేజర్‌న్యూస్ :** యువతకు మరికొద్ది కాలంలో మంచి రోజులు రాబోతు న్నా యా అంటే అవుననే సంకేతాలు బలంగానే కనిపిస్తున్నాయి దీనికి కారణం శృంగవరపుకోట మండలం కిల్తంపాలెం.. బొడ్డవర.. ముసిడిపల్లి.. పెదకండేవల్లి.. గ్రామాల్లో 2008లో జిందాల్ పరిశ్రమ ఏర్పాటుకు స్థల సేకరణ చేసిన భూముల్లో పది పరిశ్రమలు రాబోతున్నట్లు తెలుస్తుంది. గత వైసిపి ప్రభుత్వం ఈ పరిశ్రమకు కేటాయించిన భూముల్లో పలు పరిశ్రమల ఏర్పాటుకు ఎంఓయూలు చేసుకున్న అవి కార్యరూపం దాల్చలేదు అయితే ప్రస్తుతం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ముఖ్యంగా పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున అనుకూలంగా ఉంది దీంతో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సమాచారం వస్తుంది దీనికి బలమైన కారణంగా జిందాల్ పరిశ్రమ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలవడం చేస్తానియంగా మారింది. ఈ పరిశ్రమ ప్రతినిధి అయిన రాచూరి కనకారావు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు ఇక్కడ పరిశ్రమ ఏర్పాటుకు 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములు తదితర వివరాలు వెల్లడించారు 2008లో ఎక్కడ అల్యూమిన కర్మాగారం ఏర్పాటుకు పెద్ద ఎత్తున భూసేకరణ చేశారు అయితే దీనిని పెద్ద ఎత్తున వ్యతిరేకించడంతో అప్పటినుంచి ఇక్కడ ఎటువంటి పరిశ్రమ ఏర్పాటు లేదు సుమారు 15 ఏళ్ల పాటు ఈ భూములు ఖాళీగా ఉన్నాయి దీంతో ఈ పరిశ్రమల్లో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు గత ప్రభుత్వం యోచన అయితే చేసింది గాని కార్యరూపం దాల్చలేదు. అయితే ఈ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన చేస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి చోట పెద్ద ఎత్తున హామీ ఇచ్చారు దీనికి అనుగుణంగా ఎక్కడ పరిశ్రమలు ఏర్పడితే పెద్ద ఎత్తున యువతకు ఉపాధి ప్రత్యక్షంగా పరోక్షంగా లభిస్తుందటంలో అనుమానం లేదు.. ఈ పరిశ్రమకు 2008లో 116 ఎకరాలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది అయితే ఇప్పుడు 7 ఎకరాల్లో టెక్స్టైల్స్ పరిశ్రమ ఆగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఈఎంసి పరిశ్రమ బ్యాటరీ సైకిల్ యూనిట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమ టాయ్ క్లస్టర్ క్లస్టర్ క్యాప్టివ్ పరిశ్రమలు ఐటి పార్కులు సుమారు 3970 కోట్లతో ఏర్పడబోతున్నట్లు దీనికి పలు అనుమతులు పెండింగ్లో ఉన్నట్లు తెలిసింది ఇవన్నీ ఏర్పాటు జరిగితే ప్రత్యక్షంగా 45,000 మందికి ఉద్యోగాలు కాయంగా కనిపిస్తున్నాయి అదేవిధంగా మరో 50 వేల మందికి పైగా పరోక్ష ఉపాధి దొరుకుతుంది దీంతో ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ భవిష్యత్తు లభిస్తుందని చెప్పడంలో అజీవ శక్తి లేదు ఈ పరిశ్రమల ఏర్పాటుపై జిందాల్ ప్రతినిధి రాచూరి కనకారావు సంప్రదించగా తమ పరిశ్రమ భూముల్లో ఇతర కంపెనీలకు 700 ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటుకు తమ యాజమాన్యం కేటాయించబోతుందని దీనికి సంబంధించిన చర్చలు జరిగాయని తెలిపారు సుమారు 700 ఎకరాల్లో పది పరిశ్రమలు 3970 కోట్లతో ఏర్పాటు అవుతాయని దీంతో 45 వేల మందికి ఉపాధి వస్తుందని తెలిపారు ఈ పరిశ్రమల ఏర్పాట్లు కీలకమైన పర్యావరణ అనుమతులు చివరి దశలో ఉన్నాయని అవి క్లియర్ అయితే వెంటనే ఎం ఎస్ ఎం యు పార్క్ పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ పరిశ్రమలు ఏర్పాటు అయితే యువతకు ఉద్యోగ పండుగ అని చెప్పడంలో సందేహం లేదు.

## విడిగా ఉన్న భార్యాభర్తలను కలిపిన జెండర్ రిసోర్స్ సెంటర్



**రావికమతం, జూన్ 21, మేజర్‌న్యూస్:** స్వల్ప వివాదాలు వలన విడిగా ఉంటున్న భార్యాభర్తలను జండర్ రిసోర్స్ సెంటర్ ఒకటిగా చేసింది. మేడివాడ గ్రామానికి చెందిన తగరంపూడి పార్వతి ఆమె భర్త కళ్యాణం లకు మాట పట్టింపులు కారణంగా గత కొంతకాలంగా విడివిడిగా ఉంటున్నారు. ఈ విషయాన్ని భార్య పార్వతి మండల వెలుగు కార్యాలయంలో ఉన్న జెండర్ రిసోర్స్ సెంటర్ కు ఫిర్యాదు చేసింది. శుక్రవారం రిసోర్స్ సెంటర్ సభ్యులు,పోలీసులు భార్యాభర్తలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేశారు. ఈ మేరకు ఇరువురు ఒకటిగా ఉంటామని అంగీకరించారు. ఈ కౌన్సిలింగ్లో సెంటర్ అధ్యక్షురాలు విశాలాక్షి వెలుగు ఏపీఎం బీడీ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు వాహనాలు ఢీ వ్యక్తికి గాయాలు



**రాధిక మతం, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఎదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొనడంతో వెతికి గాయాలైన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద జరిగిన ఈ ప్రమాదంలో బుచ్చయ్యపేట మండలం కొన్నెంపుడి గ్రామానికి చెందిన డి.కోటేశ్వరరావు కు కాలికి తీవ్ర గాయం అయింది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కు అనకాపల్లి తరలించారు. చోడవరం నుంచి నర్సీపట్నం వెళుతున్న టాటా ఏసీ వాహనం, రావికమతం నుంచి కొన్నెంపూడి వెళుతున్న ద్విచక్ర వాహనం స్కూటీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్కూటీపై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి.

## కనదుర్గమ్మ కి ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, జూన్ 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా. యలమంచిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్ విజయవాడ కనదుర్గమ్మ కి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు సుందరుపు విజయ్ కుమార్ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించి వేదమంత్రాల ఆశీర్వాదం అందించిన వేద పండితులు కనకదుర్గమ్మ ఆశీస్సులు మీపై ఎప్పుడు ఉంటాయని పండితులు అన్నారు.

# శాసనసభలో సామాన్యమైన వ్యక్తి తొలి అడుగు

### పోరాటంతో ప్రారంభించిన కృషి ఫలితమే ఎమ్మెల్యే



**కొత్తూరు, జూన్ 21, మేజర్‌న్యూస్:** సామాన్య వ్యక్తిగా ప్రైవేట్ కంపెనీలో చిరుద్యోగిగా చేరి జీవితం సాగించి, ప్రజలు మన్ననలు పొంది మొట్టమొదటి సారిగా పాతపట్నం ఎమ్మెల్యే గా ఎన్నికైన మామిడి గోవిందరావు చట్ట సభ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రైవేట్ కంపెనీ లో చిరుద్యోగిగా చేరిన సమయంలో కార్మికుల సంక్షేమం కోసం సి ఐ టి యు లో చేరి కార్మికులకోసం మామిడి గోవిందరావు ఉద్యమాల్లో పాల్గొని అప్పట్లో కార్మికుల మన్ననలు పొందారు. ఆ తర్వాత రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేశారు.అదే పరిచయాలతో రియల్ వ్యాపారంలో స్థిర పడిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తన తండ్రి పేరున సామాజిక కార్యక్రమాలు చేపట్టి నిరు పేద బడుగు వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. పాతపట్నం నియోజకవర్గంలో సిదిలావస్థకు చేరుకొన్న దేవాలయాల అభివృద్ధి కి విరాళాలు అందజేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్న మామిడి ప్రజల అభిమానం చూరగొన్నారు.కరోనా సమయంలో పేదప్రజలకు ఆర్థికంగా ఆదుకొని వారి ఆదరణ పొందడం విశేషం. ఈ నేపథ్యం లో తెలుగుదేశం పార్టీ లో చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పనిచేశారు. పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం తరుపున పోటీచేయాలని ముమ్మరం టిక్కెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు.అప్పటికే నియోజక వర్గంలో నాలుగు దశాబ్దాలు గా రాజకీయ ప్రాబల్యంగల కలమట వంశీయులు తో టిక్కెట్ కోసం పోటీ పడ్డారు. మొదట్లో కలమట కుటుంబీకుల్ని కాదని మామిడి కి టిక్కెట్ వచ్చే అవకాశాలు లేవని మొదట్లో అందరూ భావించారు. ఐతే తెలుగుదేశం అధిష్టానం పాతపట్నం టిక్కెట్ మామిడి గోవిందరావు ను ఎంపిక చేయడంతో నియోజక వర్గ ప్రజలు మామిడి తొలి విజయంగా భావించారు. ఆ తర్వాత వైసీపీ అసమ్మతి వర్గం, కలమట అనుచరులను తనకు మద్దత్తు ఇచ్చేలా మామిడి చేసిన కృషి పలించింది. శాసన సభ సార్వత్రిక ఎన్నికల్లో, పాతపట్నం నియోజక వర్గం చరిత్రలో ఎప్పుడు ఎవరికీ రానంత మెజార్టీ సాధించి నియోజక వర్గ ప్రజలను అబ్బుర పరచడం గమనార్హం.

సామాన్య వ్యక్తి గా ఎమ్మెల్యేగా గెలుపొందిన మామిడి గోవిందరావు మొట్టమొదటి సారిగా శాసన సభలో అడుగుపెట్టి పార్టీ అగ్ర నాయకత్వం మన్ననలు పొందడం విశేషం.

## రోడ్ ప్రధాలుపై అవగాహన సదస్సు



**సీతంపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** నెల రోజుల్లో వంబరిల్లి రోడ్డు లో ఆటో బోల్తా పడిన సంఘటన లో ఇరువురు చనిపోవడం,చింతాడ మెట్టుగూడ రోడ్డులో ప్రమాదాలు జరగడం తో సీతంపేట ఎస్ ఐ ఎం జగదీష్ నాయుడు ఆధ్వర్యంలో ఆటో, వేన్ డ్రైవర్లకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాలకొండ సి ఐ చెంద్రమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు., మితి మీరిన వేగం తో వెల్లిన, అదనంగా ప్రయానీకులను ఆటోలో ఎక్కించిన, మద్యంతాగి డ్రైవ్ చేసినా కేసులు నమోదు చేస్తామని సి ఐ చెంద్రమౌళి ఎస్ ఐ జగదీష్ నాయుడు లు హెచ్చి రించారు.

## డ్రైనేజ్ కాలవులకు సరి వేగంగా పనులు

### ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్కు అభినందనలు తెలిపితున్న ప్రజలు



**అచ్చుతాపురం, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో మున్సిపాలిటీలో నాలుగు రోడ్ల కూడలిలో డ్రైనేజీ వ్యవస్థ యాదాద్రి పనులు ప్రారంభం. కూడలిలో డ్రైనేజీ లు పూర్తిగా పూడికతో కూరుకుపోయాయి చిన్నపాటి వర్షం వచ్చిన బురద నీరు రోడ్లపై నుంచి ప్రవహించడం వలన వాహన రాక పోకలకు, ప్రజలకు ఇబ్బందిక రంగా మారింది ఈ విషయం గమనించిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఇటీవల రెండు పంచాయతీల డ్రైనేజీ వ్యవస్థను వ్యక్తిగతంగా పరిశీలించి వెంటనే అధికారులకు సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తదుపరి భాగంగా ఎలమంచిలి మున్సిపాలిటీలో ప్రధాన కూడలి నుంచి వెంటనే యాదాద్రిశరవేగంతో పనులు అధికారులు ప్రారంభించారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత

### మండల తెలుగయువత అధ్యక్షులు భానుప్రకాష్



**సంతబొమ్మాళి, జూన్ 21, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువకేంద్రం శ్రీకాకుళం కో-ఆర్డినేటర్ కొయ్యాన మధుసూదనరావు ఆధ్వర్యంలో సంతబొమ్మాళి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం లో వ్యాయామ ఉపాధ్యాయురాలు శైలజ నేతృత్వంలో యోగాడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల తెలుగుదేశంపార్టీ యువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్ గ మాట్లాడుతూ ప్రతిరోజు 30 నిమిషాల యోగా చేయడం అలవరుచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటామని,ఎన్నో ఒత్తిడిలు నుండి ఉపశమనం కలిగి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాతశాల సిబ్బంది,నెహ్రూ యువకేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ



**నెల్లిమర్ల, జూన్ 21, మేజర్‌న్యూస్:** మలేరియా మాసోత్సవ ర్యాలీ లో భాగంగా, నెల్లిమర్ల.నగర పంచాయతీ పరిధి లోని జరజాపు పేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో వైద్య సిబ్బంది మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలకు తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా విద్యార్థులు సూచించారు. పలు నినాదాలతో మలేరియా వ్యాపి చెందకుండా విద్యార్థులు. ప్రజలను అప్రమత్తం చేశారు ఈ కార్యక్రమంలో అర్బన్ యూనిట్ అధికారి సురేష్, ఎస్ శ్రీనివాసరావు ఆరిపాక బాబు ,విశ్వేశ్వరరావు జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ తెలుగు ఉపాధ్యాయుడు గంగాధర్ ఫిజికల్ డైరెక్టర్ నడిపేన సూర్యనారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గర్ణికం గ్రామ ప్రధాన రహదారిలో గోతులు పూడ్చించిన ఎస్సై ధనుంజయ నాయుడు



**రావికమతం, జూన్ 21, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం చోడవరం ప్రధాన రహదారిలో మండలంలో గర్ణికం గ్రామం పరిధిలో ఏర్పడిన భారీ గోతులను శుక్రవారం ఎస్సై ధనుంజయ నాయుడు తాత్కాలిక మట్టితో పూడ్చించారు. ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు ముందుకు సాగపోవడంతో గర్ణికం వద్ద భారీ గోతులు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో నీరు ఈ గోతుల్లో నిలిచిపోయి చెరువులను తలపిస్తున్నాయి. ఈ రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఈ గోతిలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయం గుర్తించిన ఎస్సై ధనుంజయ నాయుడు తాత్కాలికంగా గోతులు మట్టితో పూడ్చారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం




**రావికమతం, జూన్ 21, మేజర్‌న్యూస్:** మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవకార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గుటాల చిన్న ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. వీటి వలన ఆరోగ్యం, మేధస్సు , వృద్ధి చెందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టమన్నారు.దీనిలో మండల ప్రధాన కార్యదర్శి దంట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగా మేలు చేస్తుంది



**సీతంపేట, జూన్ 21, మేజర్‌న్యూస్:** ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని డిడి అన్న దొర అన్నారు అశ్రమాల్లో ఘనంగా అంతర్ జాతీయ యోగా దినోత్సవం జరిపారు. గిరిజన సంక్షేమ శాఖ డిడి అన్న దొర, డిప్యూటీ డి ఈ ఓ పి నారాయుడు, పి ఎం అర్ సి అధికారులు కోటిబాబు, చిరంజీవి తదితరులు పర్యవేక్షించారు. అలాగే రా లీల్లో పాల్గొన్నారు. సీతంపేట, మల్లి, దోనుబాయ్, బుడగరాయి, గురుకులాల్లో ను, హడ్డుబంగి,, శంబామ్, పొల్ల, ముత్యాలు, పూతిక వలస, చిన బగ్గ, సామరల్లి తదితర ఆశ్రమాల్లో యోగా దినోత్సవం జరిపారు. హెచ్ ఎం లు పద్మశ్రీ, సుందర్ రావు, శ్రావణి, చెంద్ర రావు, ఉమావాణి, భా స్కర్ రావు, నాగేశ్వరావు, ఎం భాస్కర్ రావు, శ్రావణి, శారద తదితర హెచ్ ఎం లు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.జ్యోతి




**శ్రీకాకుళం, జూన్ 21, మేజర్‌న్యూస్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.జ్యోతి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా పర్యాటక క్లబ్ ల ద్వారా శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రిన్సిపల్ ఎం.జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పెద్దపాడులో గల అంబేద్కర్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో యోగా గురువులు మురళి విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య ఆహార అలవాట్లపై అవగాహన అందజేశారు. విద్యార్థినిలతో జిల్లా పర్యటక అధికారి మాట్లాడుతూ యోగతో పాటు చరిత్ర కలిగిన ప్రదేశాలను సందర్శించిన యెడల మానసిక సంతోషం కలుగుతుందని తెలియజేశారు. హోటల్ నాగావళి ఎండి ఆనంద్ యోగాతో పాటు మంచి ఆహారపు అలవాట్లు కూడా చేసుకోవాలని విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు, నాగావళి హోటల్ ఎం.డి వి ఆనంద్, హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం నాగరాజు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## శాఖా గ్రంథాలయం లో ఘనంగ నిర్వహించిన యోగా దినోత్సవం



**పాతపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని పాతపట్నం శాఖ గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పాతపట్నం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న "నిత్య యోగ శిబిరంలో" యోగా డే నిర్వహించారు. శాఖ గ్రంథాలయ అధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువతీ యువకులు మహిళలు నిత్య యోగా సాధన చేయటం వలన మానసిక శారీరక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు గత కొన్ని సంవత్సరాలగా జరుగుతున్న ఈ శిబిరంలో ఎంతోమంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాల్ని బాగు చేసుకున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు వారి సేవలకు గాను,యోగా శిక్షకులు అయినా ఏ కోటేశ్వరరావు కే. రమేష్ లను అభినందిస్తూ సత్కరించారు తమ విలువైన సేవలను కొన్ని రోజులుగా అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు మాట్లాడుతూ భవిష్యత్తులో తమ సేవలను కొనసాగించడం జరుగుతుందని ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిత్యము యోగ చేస్తున్న సాధకులు ఏ.ఎం.సి. తిరుపతిరావు, భాను,కళ్యాణి, శేఖర్ బాబు, సుమన్, తులసి రావు, జే.ఎం బాబు, సందీప్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

**లక్కవరపుకోట జూన్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు జెడ్ పీ ఎచ్ ఎచ్ స్కూల్ కొట్యాడ లో ఎచ్ ఎం పద్మావతి ఆద్వర్యం లో జ్యోతిబా పూలె బాలికల పాటశాల జమ్మదేవి పేటలో ఎచ్ ఎం విజయకుమార్ అద్వర్యము లో ఈ వుత్సవాలు నిర్వహించారు ఈ సందర్బంగా విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుల సూచనమేరకు వివిధ యోగాసనాలను ప్రదర్శించారు ఈ సందర్బంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా యొక్క ఉపయోగాలు వివరించారు ప్రాచీన భారత దేశం లో యోగాను అబ్యసించి ఆనాటి ప్రజలు శరీరక మానసిక ఆరోగ్యాన్ని పొంది 100 ఏళ్ళు పైబడి ఆనందాముగా జీవించారని విద్యార్ధి దశనుంచే ఈ యోగాని అభ్యసించడం వలన మానసిక ప్రశాంతత పొంది ఏకాగ్రత పెరిగి చదువులో ఉన్నత స్థానాలను ఒత్తిడి లేకుండా అందుకోగలరని విద్యార్థులు తప్పక యోగా పై దృష్టి పెట్టాలన్నారు ఇప్పుడు భారత్ లో పుట్టిన యోగాను ప్రపంచం లో అన్ని దేశాలు ఆచరించి ఒత్తిడిని అధిగ మించే ప్రయత్నం చేస్తున్నాయి అని అందుకే ఈ నాడు ప్రపంచ యెగా డే నిర్వహిస్తున్నారన్నారు .భారతీయ సనాతన ధర్మం లో యోగాకు ప్రత్యేక స్తానం ఉందన్నారు ఈ కార్యక్రమం లో భాగంగా కొట్యాడ లో కొత్తగా పాఠశాలలో జాయిన్ అయిన విద్యార్థులకు ఎచ్ ఎం పద్మావతి పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి చర్యలు తీసుకుంటాం మేజర్ పంచాయతీ ఈ ఓ కుర్మారావు

**పాతపట్నం, జూన్ 21, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండల కేంద్రంలోని నీలమణిదుర్గ ఆలయం సమీపంలో గల టెక్కలి రోడ్డుకు అనుకుని ఉన్న టీవీస్ షోరూమ్ భవన నిర్మాణాన్ని తొల గించేందుకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని పంచాయతీ ఈఓ టి.కూ ర్మారావు గురువారం తెలిపారు. నీమణి దుర్గ కాలనీ-3వ లైన్కు రహదారి కోసం రుగడ లక్ష్మీనారాయణ హైకోర్టులో రిట్ ఫిటిషన్ వేయడంతో ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. టీవీఎస్ షోరూమ్ యాజమాని రాజుకుమారి పాణిగ్రాహికి ఐదుసార్లు నోటీసులు అందించామన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి చర్యలు తీసుకుంటామని ఈఓ తెలియచేసారు.